## పంట పొలాలపై ఏనుగుల దాడులు



సోమల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

గత కొన్ని నెలలుగా ఏనుగుల గుంపులు మండలంలోని పంట పొలాల పై దాడి చేస్తూ రైతులకు కంటి మీద కులుకు లేకుండా చేస్తున్నాయి. రాత్రి వేళల్లో పంట పొలాల పై దాడి చేస్తూ రైతులకు తీవ్ర ఆర్థిక నష్టం కలిగిస్తున్నాయి. కొన్ని సందర్భాలలో ప్రాణ నష్టం జరిగిన దాఖలాలు ఉన్నాయి. బుధవారం రాత్రి చౌడేపల్లి మండలం మీదుగా ఇరికి పెంట పంచాయితీలోని పలు గ్రామాల్లోని రైతుల పంట పొలాలపై ఏనుగులమంద దాడి చేసి తీవ్ర నష్టం కలుగజేసాయి. ఇరికిపంట చెరువు కింద భూముల్లో వరి టమోటా పంటలపై దాడి చేయడంతో పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇరికిపెంటకు చెందిన ద్వారక నాథ నాయుడు రెండు ఎకరాల వరి పొలం 50, మామిడి చెట్లు ధ్వంసం చేశాయి. మధురుమలై అడవిలోని ఏనుగులు గుంపు తిష్ట వేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అటవీ అధికారులు స్పందించాల్సి ఉంది.


# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




## యువగళంలో ఇచ్చిన హామీ

# నేడు అమలు

**బంగారుపాళ్యం సిహెచ్‌సి 30 పడకల నూతన భవనం**

**ప్రారంభించనున్న మంత్రి నారా లోకేష్**

**రూ.3 కోట్లతో 5 డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు : కలెక్టర్**

చిత్తూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

ఎన్నికలకు ముందు ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి మంత్రి నారా లోకేష్ గుర్తించిన సమస్యలను ప్రస్తుతం రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ అమలు చేయనున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. కిడ్నీ బాధితుకు అండగా బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను 30 పడకలతో ఏర్పాటు చేసిన నూతన భవనంను శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నారన్నారు. బంగారుపాళ్యం పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారు వ్యయ ప్రయాసలకు ఒర్చి తిరుపతి స్విమ్స్, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వంటి ఇతర ప్రాంతాలకు వెళ్ళి వైద్యం చేయించుకునే అవసరం లేకుండా నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రొగ్రాం(పిఎంఎన్‌డిపి)లో భాగంగా బంగారుపాళ్యం సిహెచ్‌సిలో సుమారు 3 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రంను మంత్రి నారా లోకేష్ శుక్రవారం ప్రారంభించనున్నారన్నారు. బంగారుపాళ్యం పరిసరాల్లో 72 మంది డయాలసిస్ పేషెంట్స్ వున్నారని వీరికి డయాలసిస్ సెంటర్ ఉపయోగకరంగా వుండనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డయాలసిస్ సెంటర్‌ను పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యంతో రాహి కేర్ ప్రైవేటు లిమిటెడ్ వారి సమన్వయంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. 2,500 రూపాయలు విలువ చేసే వైద్య సేవలు కిడ్నీ బాధితులకు ప్రభుత్వం ఉచితంగా అందించనుందన్నారు. ప్రస్తుతం డయాలసిస్ సెంటర్‌లో 5 హిమో డయాలసిస్ మెషిన్‌లు, 5 బెడ్‌లను ఏర్పాటు చేసి ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో 10 మంది నిష్ణాతులైన వైద్యుల పర్యవేక్షణలో డయాలసిస్ నిర్వహించడం జరుగుతుందని, భవిష్యత్తులో అవసరం మేరకు వైద్య సేవలను విస్తరించడం జరుగుతుందన్నారు.

### నేడు మంత్రి నారా లోకేష్ పర్యటన ఇలా...

- ఉదయం 8.30 గంటలకు తగ్గువారిపల్లి ఎస్ఎల్‌వి కళ్యాణ మండపం వద్ద మంత్రి నారా లోకేష్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి సమస్యలను తెలుసుకుంటారు.
- అక్కడ నుండి బంగారుపాళ్యం సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభిస్తారు.
- అనంతరం రెడ్‌క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో జరిగే బ్లడ్ డొనేషన్ క్యాంపు సందర్శిస్తారు.
- బంగారుపాళ్యం సిహెచ్‌సిలో అవుట్ పేషంట్ విభాగంను ప్రారంభిస్తారు.
- ఆపై మంత్రి నారా లోకేష్ ఎన్.కోటూరు గ్రామంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలలో పాల్గొంటారు.

## ఏర్పాట్లను పర్యవేక్షించిన జెసి విద్యాధరి

బంగారుపాళ్యం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గురు, శుక్రవారాల్లో పర్యటించనున్న ప్రాంతాల్లో ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ విద్యాధరి పర్యవేక్షించారు. మంత్రి నారా లోకేష్ గురువారం రాత్రి బంగారుపాళ్యం చేరుకుని రాత్రి బస చేసి శుక్రవారం ఉదయం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ప్రారంభోత్సవం, ఆపై జరిగే సమావేశంలో పాల్గొననున్నారు. మంత్రి నారా లోకేష్ పర్యటనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూసుకోవడానికి జాయింట్ కలెక్టర్ విద్యాధరి గురువారం మంత్రి పర్యటించే ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించి ఏర్పాట్లను పక్కాగా చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# వంద రోజుల పాలనలో.. సిఎం చంద్రబాబు మార్క్ !!

**- శ్రీసిటీలో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన.. అన్న క్యాంటీన్ల ప్రారంభం !!**

**- సొంత నియోజకవర్గం కుప్పంపై స్పెషల్ ఫోకస్ !!**



కుప్పం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

2024 ఎన్నికల్లో ఘన విజయంతో ముఖ్యమంత్రిగా మరోమారు బాధ్యతలు చేపట్టిన సిఎం చంద్రబాబునాయుడు తన వంద రోజుల పాలన పూర్తి చేసుకున్నారు.ఓ వైపు ప్రతినెలా ఒకటో తేదీ కోడికూయక ముందే ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ, మరో పక్క ప్రభుత్వంలో కీలకమైన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు అందేలా చర్యలు తీసుకుని సిఎం చంద్రబాబు అటు ప్రజలు, ఇటు ఉద్యోగుల మనసులు గెలుచుకున్నారు. వైఎస్సార్సీ హయాంలో గాడి తప్పిన పాలనను దారిలో పెడుతూనే మరో పక్క అభివృద్ధి..సంక్షేమం వైపు అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో సొంత జిల్లా అయిన ఉమ్మడి చిత్తూరు జిల్లా అభివృద్ధిపై ఆయన మార్క్‌ను వంద రోజుల్లోనే చూపించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని శ్రీసిటీలో ఆగస్టు నెలలో 900కోట్ల పెట్టుబడులతో ఏడు పరిశ్రమలకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ 1213కోట్లతో మరో ఐదు పరి శ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. 1570కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 15 పరిశ్రమలను శ్రీసిటీలో ప్రారంభించారు. ఇలా శ్రీసిటీలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా తూర్పు మండలాల యువత, మహిళకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచేలా చర్యలు తీసుకున్నారు. మరో పక్క తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ప్రక్షాళన చేసే దిశగా చర్యలు చేపట్టారు. తిరుమలకు వచ్చే భక్తులకు ఉచితంగా పాలు, ఆహారం మరలా అందేలా చూడడంతో పాటు సులువుగా భక్తులకు దర్శనాలు, నాణ్యమైన స్వామివారి ప్రసాదాలు అందేలా ఆదేశించారు. ఇక గత వైఎస్సార్సీ ప్రభుత్వం మూసివేయించిన అన్న క్యాంటీన్లను చిత్తూరు జిల్లాలోని కుప్పం, పుంగనూరు, పలమనేరు పట్టణాల్లో మరలా ప్రారంభించారు. చిత్తూరు, కుప్పంలో కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయించారు. జిల్లాలో మరలా రైతులకు 90శాతం రాయితీతో బిందుసేద్యం పరికరాలు పంపిణీ, ఉపాధిహామీ పనులు దాదాపు వంద కోట్లతో జిల్లాలో చేపట్టాలని నిర్ణయించారు.

**కుప్పంపై స్పెషల్ ఫోకస్**

సొంత నియోజకవర్గం కుప ్ప ంపై వంద రోజుల్లోనే సిఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. ఏడాది కాలంగా వేతనాలు లేని ద్రవిడ వర్సిటీ ఔట్ సోర్సి ంగ్ ఉద్యోగులకు 2.46 కోట్లు మంజూరు చేశారు. గత జూన్ నెలలో కుప్పంలో పర్యటించిన సిఎం చంద్రబాబు కుప్పం ప్రజలపై వరాల జల్లులు కురిపించారు. వాటిలో పలు అంశాలపై అధి కార యంత్రాంగం ఉరుకులు, పరుగులు తీస్తూ అతి త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చొరవ చూపుతున్నారు. కుప్పం సమగ్ర అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్ 2029ను జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఎమ్మెల్సీ,సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్‌లు రూపకల్పన చేశారు. ప్రధానంగా కుప్పంలో దాదాపు 1200 ఎకరాల్లో డొమెస్టిక్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి భూసేకరణకు అధికారులు సిద్ధమవుతున్నారు. మరో పక్క కుప్పం, పుంగనూరు హెచ్ఎస్ఎస్ బ్రాంచ్ కెనాల్ పనుల పూర్తికి 166 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయగా త ్వరలోనే ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించనుంది. కుప్పం ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన ఆలయాల పునర్నిర్మాణం, ఎకో టూరిజం అభివృద్ధి తదితర పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. 250కోట్ల అంచనాతో కుప్పం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా మలచేందుకు త్వరలోనే నిధులు మంజూరు కానున్నాయి. ఇప్పటికే ఉపాధిహామీ పథకంలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు ప్రారంభం కాగా ఇరిగేషన్ శాఖ పరిధిలో చెరువుల

## యాళివాహనంపై

# వరసిద్ధుని రాజసం



కాణిపాకం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి సిద్ధి, బుద్ధి సమేతుడైన గణనాధుడు యాళి వాహనంపై ఊరేగుతూ భక్తులకు అభయహస్తమందించారు. ఆలయంలో జరుగుతున్న ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా స్వామివారికి యాళివాహనసేవను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎ.నరసింహారెడ్డి అండ్ సన్స్,అగరంపల్లె, పి.సుబ్బారెడ్డి అండ్ సన్స్, చినకాంపల్లె, లక్ష్మాంబపురం, దేవస్థానం వారు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు వీరు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేక అభిషేకాలను, పూజలను నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే రాత్రి గణనాధుడు ఉభయ దేవేరులతో కలసి వేదపండితులు మం త్రోచ్చరణ నడుమ అర్చక స్వాముల పూజలందుకున్న అనంతరం రంగురంగుల విద్యుద్దీపాలు, వివిధరకాల పరిమళ పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించిన యాళి వాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాలు, నడుమ కాణిపాకం గ్రామ పురవీధులగుండా ఊరేగుతూ భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి,సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు విఘ్నేష్, రవి, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్,ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూధన్‌రావులతో పాటు ఆలయ, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు సమన్వయంతో సమాయత్తం

**-జిల్లా అధికారులతో టిటిడి ఈఓ శ్యామలరావు**



తిరుమల,సెప్టెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:

టిటిడి అధికారులతో బాటు పోలీసు, విజిలెన్స్, రెవెన్యూ, నగరపాలక, వైద్యవిభాగాలు సమన్వయంతో తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు సమా యత్తమవుదామని టిటిడి ఈఓ జె.శ్యామలరావు పిలుపునిచ్చారు. మరో రెండు వారాల్లో మొదలుకానున్న తిరుమల శ్రీవారి బ్రహ్మోత్స వాల విజయవంతం చేసేలా అందరి సహకారం అవసరమన్నారు. బ్రహ్మోత్సవాలకు భద్రత, భక్తులకు సౌకర్యాల కల్పన, వాహనాల పార్కింగ్,వైద్యసదుపాయాలు తదితర వాటిపై గురువారం సాయంత్రం టిటిడి ఈఓ జె.శ్యామలరావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జెఈఓలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఓ శ్రీధర్, సంయుక్తకలెక్టర్ శుభంబ న్సల్, తిరుపతి నగరపాలక కమిషనర్ మౌర్య, ఆర్టీసి ఆర్ఎం చెంగల్ రెడ్డి, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలసి సమీక్షించారు. నాలుగు మాఢవీధుల్లో గ్యాలరీల్లోకి ప్రవేశ నిష్క్రమణ మార్గాలుసులభంగా ఉండాలన్నారు. భక్తులు సాఫీగా వెళ్ళి బయటకు రావాలన్నారు. గరుడసేవరోజు తీసుకోవాల్సిన అదనపు భద్రత, సౌకర్యాలపై సమీక్షించారు. 04వతేదీ ముఖ్యమంత్రి రానుండటంతో అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలన్నారు. సుమారు 2వేలమంది ఫోలీసలు భద్రతకు వినియోగిస్తామన్నారు. ఈ సమావేశంలో అదనపుఎస్పీలు వెంకట్రావు, రామకృష్ణ, డిఎస్పీలు విజయశేఖర్, వెంకటనారాయణ, రవీంద్రారెడ్డి, సిఐలు, ఎస్ఐలు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

## జ్వరాలతో ముసురుకున్న చవనపల్లె ...

**- వైద్యాశిబిరం ఏర్పాటు చేయాలని ఆవేదన**

వెదురుకుప్పం,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



మండలంలోని చవనపల్లెలో జ్వరాలు ప్రబలుతున్నాయని, వైద్యాధి కారులు స్పందించి ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.... మండలంలోని పెరుమాళ్ళ పల్లె సచివాలయం, గొడుగుచింత పంచాయితీ పరిధిలోగల చవనపల్లె గ్రామంలో సుమారు 25 మంది జ్వరాలతో బాధపడుతున్నారు. జ్వరాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే డెంగ్యూ మరియు మలేరియా వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ప్రవేటు ఆసుపత్రులను ఆశ్రయించిన జ్వరాలు తగ్గడం లేదని వాపోయారు. వైద్యాధికారులు స్పందించి గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహిం చలన్నారు. అలాగే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తాగునీటి పరీక్షలు చేపట్టాని కోరారు. గురువారం పచ్చికాపల్లం వైద్య సిబ్బంది చవనపల్లెలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కాగా మండలంలో ఇద్దరు వైద్యాధికారులు ఉండికూడా హెల్త్ అసిస్టెంట్, ఆశ కార్యకర్తలతో తూతూ మంత్రంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైన వైద్యాధికారులు స్పందించి గ్రామంలో ప్రత్యేకశిబిరం ఏర్పాటు చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని కోరారు.

# వ్యవసాయ, పరిశ్రమల క్లస్టర్ల అభివృద్ధికి ప్రణాళికలు

చిత్తూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

చిత్తూరు జిల్లాలో వ్యవసాయ అనుబంధ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి, పరిశ్రమల క్లస్టర్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్‌కు వివరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అమరావతి నుండి గురువారం జిల్లా కలెక్టర్లతో స్వర్ణాంధ్రా-2047కు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుండి వర్చువల్ విధానంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ అనుబంధ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి, ఇండస్ట్రియల్ క్లస్టర్ల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఇ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఉమామహేశ్వర్‌రెడ్డి, జడ్పీ సిఇఓ గ్లోరియా, సిపిఓ సాంబశివారెడ్డి, హౌసింగ్ పిడి పద్మనాభం, డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ, మెప్మా పిడి రాధామ్మ, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, జిల్లా పశుసంవర్థకశాఖ అధికారి డాక్టర్ ప్రభాకర్, జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజు, డిపిఓ లక్ష్మీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి అయ్యలనాడు చెరువులో

# వాకింగ్ ట్రాక్!

## గోపాలకృష్ణారెడ్డి కలలకు సాకారం



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి అయ్యలనాడు చెరువులో వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తున్నారు.మాజీ మంత్రి, మాజీ శాసనసభ్యుడు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కలలకు ఆయన తనయుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సాకారం చేస్తున్నారు.అయ్యలనాడు చెరువులో గోపాలకృష్ణారెడ్డి పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసారు. అలాగే అయ్యలనాడు చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుటకు వాకింగ్ ట్రాక్,మధ్యలో బోట్ క్లబ్‌ను, అందమైన పార్కును తీర్చి దిద్దాలన్నది లక్ష్యంగా ప్రతిపాదనలు రూపొందించారు.వైకాపా పాలనలో దీనిని గురించి పట్టించుకోలేదు. 2019 వరకు ఉన్న తెలుగుదేశం హయాంలో 'అమృత పథకంలో' రూ.75లక్షలు నిధులు మంజూరు చేసారు.అయితే ఈ నిధులు చెరువులోని నీటిని బెయిల్ అవుట్ చేయటానికే సరిపోదని పనులు చేపట్టలేదు. ఆ నిధులు మురిగిపోకుండా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పచ్చదనంతో నింపారు.శ్రీకాళహస్తి శాసనసభ్యుడుగా బొజ్జల వారసుడు సుధీర్‌రెడ్డి గెలిచిన తరువాత గతంలో తన తండ్రి చేపట్టి మధ్యలో ఆపిన సంక్షేమ, అభివృద్ధి పథకాలపై దృష్టి సారించారు. మొదటి కార్యక్రమంగా 'మూత పడ్డ స్కిట్' పునఃప్రారం భానికి శ్రీకారం చుట్టారు. అలాగే అయ్యలనాడు చెరువును ఆధునీకరించి వాకింగ్ ట్రాక్‌తో పాటు అందమైన పార్కును బోట్ క్లబ్‌ను ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. మొదటి విడతలో రూ.10 లక్షలతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు టెండర్లు పిలిచారు.గురువారం పనులు ప్రారంభించారు. అడవిలా మారిన చెరువును జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు.అయ్యలనాడు చెరువు అందమైన పార్కుగా పట్టణ వాసులకు వాకింగ్ ట్రాక్‌గా పిల్లలకు అందమైన పార్కుగా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు రూపొందించారు.

## స్విమ్స్‌లో తల్లిబిడ్డ

# ఎక్స్‌ప్రెస్ సేవలు ప్రారంభం



తిరుపతి హెల్త్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

స్విమ్స్ శ్రీ పద్మావతి హాస్పిటల్ గైనకాలజి విభాగంలో గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వారి సహకారంతో గర్భవతుల సౌకర్యార్థమై రెండు తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లను స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్‌వి కుమార్, తిరుపతి డిఎంహెచ్ఓ డా. శ్రీహరి జెండా ఊపి ప్రారంభించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలిపారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్‌వి కుమార్ మాట్లాడుతూ స్విమ్స్ హాస్పిటల్ అభ్యర్థన మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లను అందించినట్లు తెలియజేశారు. డిఎంహెచ్ఓ డా. శ్రీహరి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, పిహెచ్‌సి సెంటర్లలో, ప్రభుత్వ హాస్పిటల్స్ మాదిరిగానే స్విమ్స్ శ్రీ పద్మావతి హాస్పిటల్ నందు కూడా ప్రతి కాన్పు ఉచితంగా చేస్తున్నట్లు, అలాగే ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా సిజేరియన్, హైరిస్క్ ప్రెగ్నెన్సీ వారికి కూడా ఉచితంగా సేవలు అందించడం జరుగుతుంది. ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.స్విమ్స్ మెడికల్ సూపరిం టెండెంట్ రామ్ ఆర్ఎంఓ కోటి రెడ్డి, గైనకాలజి విభాగపు వైద్యులు డా. మృదుల, డా. ప్రవళిక, డిప్యూటి డైరెక్టర్ (నర్సింగ్), ప్రభావతి, పిఆర్ఓ వి. రాజశేఖర్, ఎంఎస్‌డబ్ల్యూ ప్రసాద్ హెడ్‌నర్సులు, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ తిరుపతిజిల్లాకోఆర్డినేటర్ వి.సురేష్‌కుమార్,మెటర్నటి సిబ్బంది పాల్గొన్నారు.

# చిట్టమూరులో కల్పవృక్ష తోడేళ్లు

**నిలువునా నరికేస్తున్న పచ్చని చెట్లు - పట్టించుకోని అధికారులు**

చిట్టమూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



చిట్టమూరు గ్రామ పంచాయతీలో గిరిజన కాలనీ నుంచి చెరువు కట్టపైకి వెళ్లే చెరువు రోడ్డు పక్కనే చెరువు కట్ట మీద ఉన్న వేప చెట్లను అక్రమార్కులు నరికి సొమ్ము చేసుకుంటున్నా అటు ఇరిగేషన్, ఇటు పంచాయతీ శాఖ అధికారులు తమకేమీ తెలియదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చిట్టమూరు చెరువు కట్టపై గత కొన్నేళ్ల నుంచి సుమారు రెండు కిలోమీటర్ల దూరం భారీ వేప చెట్లు ఉన్నాయి. తాడిమేడు రైస్ మిల్లు నుంచి ఆలేటిపాడు గ్రామ కలుజు వద్ద సుమారు 300 వేప చెట్లు ఉన్నాయి. ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు వేసవి కాలంలో చెట్ల నీడన విశ్రాంతి తీసుకోవడంతో పాటు బర్రెల కాపరులు, రైతులు, వ్యవసాయ కూలీలు చల్లని ఈ వేప చెట్ల కింద విశ్రాంతి తీసుకునే వారు. ఇంతలా గ్రామస్థులు, ప్రయాణికులకు ఉపయోగపడు తున్న వేప చెట్లను కొంతమంది అవకాశవాదులు ఎలాంటి టెండర్లు పెట్టకనే కోసి రూ.లక్ష లు సొమ్ములు చేసుకుంటున్నా అధికారుల మౌనవ్రతం వెనుక అధికార పార్టీ నాయ కుల ఒత్తిళ్లా.. లేక అధికారులు సైతం వాటాలు పంచుకుంటున్నారా అనే విషయాలు తెలియాల్సి ఉంది.

**300 చెట్లు.. 30 లక్షలు స్వాహా**

మూడు కిలోమీటర్ల మేరకు విస్తరించి ఉండే చిట్టమూరు చెరువు కట్టపై కర్రతుమ్మ, వేపచెట్లు విస్తారంగా ఉన్నాయి. గత నెలరోజుల క్రితం గ్రామ పంచాయతీ తీర్మానం లేకనే కర్రతుమ్మ కట్టెను అమ్మి సొమ్ము చేసుకున్న అధికార పార్టీ నాయకులు, గత పదేళ్లుగా చెరువు కట్టపై ఏపుగా పెరిగిన వేప చెట్లపై కన్నుపడింది. ఇంకేముంది అనుకున్నదే తడువుగా 30 లక్షల రూపాయలు విలువ చేసే వేప చెట్లను బయట వ్యక్తులకు తక్కువ నగదుకు అమ్మి పంచాయతీ ఆదాయానికి భారీగా గండి కొట్టినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఓ వైపు ప్రభుత్వం మొక్కలు నాటండి, పర్యావరణాన్ని కాపాడండి అంటూ పదేపదే చెబుతున్నా.. పచ్చని వృక్షాలను సైతం అమ్మి సొమ్ము చేసుకుంటున్న సంఘటనలు చూసి పలువురు పర్యావరణ ప్రేమికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ ఏఇ లీలా కృష్ణమోహన్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లులను 'ప్రభాతవార్త' వివరణ కోరగా, తమ వద్ద పంచాయతీ వారు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని చెప్పారే తప్ప చిట్టమూరులో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామని చెప్పకపోవడం గమనార్హం.




## పక్కాగా విద్యా ప్రణాళిక రూపకల్పన

పాలసముద్రం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త: క్షేత్ర స్థాయిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను పక్కాగా అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై పక్కాగా ప్రణాళిక రూపొందించి సమర్పించాలని రాష్ట్ర తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబునాయుడు అన్నారు. మండల విద్యా ప్రణాళిక రూపకల్పనకు సంబంధించి గురువారం ఎస్ఆర్ కండ్రిగ గ్రామంలో ఎంఇఓ, హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో క్షేత్ర స్థాయిలో విద్యార్థులందరికీ ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్య అందించడానికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలనే విషయంపై చర్చ జరిగింది. అనంతరం దీనిపై ఒక ప్రణాళికను సిద్ధం చేసి జిల్లా స్థాయికి పంపాలని నిర్ణయించారు.



## స్వచ్ఛతా హీ సేవ విజయవంతంకు పిలుపు



**శ్రీరంగరాజపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** మండల పరిధిలో శుక్రవారం నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఎంపిడిఓ మోహన్‌మురళీ అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంపై గురువారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ మోహన్ మురళీ మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ప్రతి పంచాయతీలో రోజుకు ఒక కార్యక్రమం నిర్వహించి ఆ కార్యక్రమంకు సంబంధించిన వీడియోను ప్రభుత్వానికి అప్‌లోడ్ చేయాలన్నారు. గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం ఏ విధంగా నిర్వహించాలనే విషయంపై ఇఓపిఆర్డీ పురుషోత్తం కార్యదర్శులకు వివరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## శాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్‌ను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**చిత్తూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** ఎపి శ్యాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్‌ను గురువారం రాష్ట్ర సచివాలయం విజయవాడ నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఉచితంగా ఇసుక పొందడానికి ప్రజల సౌకర్యార్థం గనులు, భూగర్భ వనరుల శాఖ ద్వారా ఆన్‌లైన్ వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి జిల్లా సచివాలయం నుండి కలెక్టర్ సుమిత్‌కుమార్, జిల్లా భూగర్భ గనుల శాఖ డిడి ప్రసాద్, అర్డీఓ నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెప్మామార్ట్‌సీజ్

పుంగనూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : పట్టణంలో మెప్మా అధ్వర్యంలో నిర్వహిసు_్తన్న మహిళామార్ట్‌కు మున్సిపల్ అధికారులు గురువారం తాళం వేశారు. మెప్మా అధ్వర్యంలో నడుస్తున్న ఈమార్ట్‌ద్వారా క్రయవిక్రయాలు సాగిస్తూనే రెండున్నర ఏళ్ళుగా అద్దె చెల్లించక దాటవేస్తున్నారు అధికారులు సీరియస్‌గా పరిగణించి గురువారం మార్ట్‌ను సీజ్‌చేశారు.

## ఆర్వీటిబాబు దక్కించుకున్న నగరి లడ్డూ

– రూ.1.35లక్షలు పలికిన వేలం



పుంగనూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : పట్టణంలోని నగరివీధిలో ఏర్పాటుచేసిన శ్రీగణనాధుని లడ్డూ రూ.1.35వేలంతో తెలుగుదేశం నాయకుడు ఆర్వీటిబాబు దక్కించుకున్నారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా చారిత్రక జమీందారి పాలెస్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీ విఘ్ననాధుని ప్రతిమ వద్ద గత 12రోజులుగా నగరివీధి యువజన సంఘం అధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా స్వామివారి వద్ద పూజకు ఉంచిన భారీ 50 కిలోల లడ్డూను గురువారం వేలం నిర్వహించారు. ఆర్వీటిబాబు పేరిట ఆయన అనుచరులు లడ్డూను రూ.1.35లక్షల వేలంతో అనుచరులు దక్కించుకోవడంతో ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి. నగరివీధి యువజన సంఘ సభ్యులు ప్రదర్శనగా వెళ్ళి ఆర్వీటిబాబు గృహంలో మర్యాదపూర్వకంగా స్వామివారి లడ్డూను ఆర్వీటిఫ్యామిలీటీంకు అందచేశారు. యువజన సంఘం అధ్వర్యంలో స్వామివారి ప్రతిమనుమేళతాళాలతో డప్పువాయిద్యాలతో సాంప్రదాయబద్ధంగా గురువారం నిమజ్జనం నిర్వహించారు.

## ఐదు టన్నుల తమిళనాడు బియ్యం పట్టివేత

**గంగాధర నెల్లూరు, 19 సెప్టెంబరు ప్రభాతవార్త:** గంగాధర నెల్లూరు సిఐ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎఎస్ఐ ఆంజనేయులు రెడ్డి సిబ్బంది హరీష్, గురుస్వామిలతో పాటు పలువురు మందస్తు సమాచారం మేరకు వల పన్ని ఐదు టన్నుల తమిళనాడు బియ్యంతో పాటు ఓమిని వాహనాన్ని పట్టుకున్నారు. పోలీసుల కథనం మేరకు మండల పరిధిలోని పాచిగుంట పంచాయతీ గొల్లపల్లి గ్రామంలో లోకనాథరెడ్డికి చెందిన కోళ్ల ఫారంలో రహస్యంగా నిల్వ వుంచిన తమిళనాడుకు చెందిన ఐదు టన్నుల ఉప్పుడు బియ్యాన్ని ఓమిని వాహనాన్ని సీజ్ చేశామని, ఈ వ్యాపారం చాలా కాలంగా నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలిందని దీనిలో భాగస్వాములైన ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాసుకు చెందిన మురుగన్ కొత్తపల్లి మిట్టకు చెందిన సూరి రెడ్డి తమాళనాడు రాష్ట్రం అమ్మిచార్ కుప్పానికి చెందిన అశోక్ కుమార్ స్టాక్ పాయింట్

## కాణిపాకం ఆలయానికి 1.60 లక్షలు విరాళం



**కాణిపాకం, ఆగస్టు 28 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న అభివృద్ధి పథకాలకు ఓ భక్తుడు గురువారం 1.60 లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. చిత్తూరుకు చెందిన బిఎం.రెడ్డి అనే భక్తుడు ఆలయంలో అమలు జరుగుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి 1.10 లక్షల రూపాయలను, సిద్ది వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు 50 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని దాతలు ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవిలకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయండి

**తవణంపల్లె, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి నారా లోకేస్ బంగారుపాళ్యం పర్యలనను విజయవంతం చేసేందుకు మండలంలోని టీడీపీ, జనసేన, బిజెపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని మండల టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దిలీప్, మధుకుమార్ యాదవ్‌లు తెలిపారు. శుక్రవారం ఉదయం బంగారు పాళ్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన దయాలసిస్ సెంటర్‌ను నారా లోకేష్ ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు. అనంతరం నల్లంగాడు కోటూరు గ్రామంలో ప్రజల సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

## నేడు వార్డు సచివాలయ కార్యదర్శులకు బదిలీ కౌన్సెలింగ్

**చిత్తూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగర పాలక సంస్థల్లోని వార్డు సచివాలయ కార్యదర్శుల బదిలీ కౌన్సెలింగ్ శుక్రవారం చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. బదిలీల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న వార్డు కార్యదర్శులు ఉదయం 8 గంటలకు కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని విసీ హాలులో వార్డు అడ్మిన్, శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్, ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్, వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్, అమినిటీ, ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ బదిలీల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే అంతర్ జిల్లా బదిలీల కోసం ప్రత్యేకంగా టేబుళ్ళు, అధికారులు, సిబ్బందిని కేటాయించడం జరిగిందన్నారు. బదిలీ కౌన్సెలింగ్‌ను పక్కాగా నిర్వర్తించి పూర్తి చేయాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు.

## పక్కా షెడ్యూల్‌తో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు

– మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్



**చిత్తూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్వచ్ఛతా హీ సేవా-2024 కార్యక్రమాలను నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ స్పష్టం చేశారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్ర మంలో భాగంగా గురువారం ఉదయం మిట్టూరులోని ఆలయం వద్ద శుభ్రతా పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ విద్యార్థులు, స్థానికులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించి స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడం, వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యకర జీవితంను సాగించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం నగరంలోని అన్ని ప్రార్థనా స్థలాలు, ఆలయాల వద్ద ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

– మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్

**చిత్తూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** చిత్తూరు నగర పరిధిలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ ప్రజా ఆరోగ్య విభాగం అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. కమీసనర్ నరసింహప్రసాద్ గురువారం మిట్టూరులోని మస్టర్ పాయింట్‌ను అకస్మికంగా కార్మికుల హాజరును తనిఖీ చేశారు. డివిజన్లలో పారిశుధ్య పనుల నిర్వహణ తీరుపై కార్మికులను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికులు, మేస్త్రీలు, వార్డు పారిశుధ్య పర్యావరణ కార్యదర్శులు నిర్దేశించిన సమయంలో క్షేత్ర స్థాయిలో వుండాలన్నారు. పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని, పనుల నిర్వహణలో ఎక్కడా నిర్లక్ష్యం వుండరాదన్నారు. నగర పరిధిలో పారిశుధ్య నిర్వహణలో మార్పు కన్పించాలని, కంటికి కనిపించేలా పారిశుధ్యం మెరుగుపడాలని కమీషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## అవస్థలో వున్న అభిమానికి ఆర్థిక సాయం

-రూ. లక్ష అందించిన గువ్వల రమేష్‌రెడ్డి



చౌడేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త విషజ్వరం సోకి కోమాలోకి వెళ్ళిన అభిమాని కుటుంబానికి మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి రూ. లక్ష ఆర్థిక సాయం చేసాడు. మండలంలోని గడ్డంవారిపల్లి పంచాయతీ పెద్దకంపల్లి గంగులప్ప కుమారుడు రవికి వారం రోజుల క్రితం విషజ్వరం సోకింది. మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని నారాయణాద్రిలో చేర్పించారు. వైద్యులు అధిక మొత్తంలో ఖర్చు అవుతుందని తెలిపారు. దీంతో నిరుపేద తల్లిదండ్రులు ఆందోళన చెందారు. విషయం తెలుసుకొన్న కోయి రవినాయుడు మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డికి వివరించాడు. వెంటనే స్పందించిన ఆయన తిరుపతి ఆసుపత్రిలోని బాధితుడి తల్లిదండ్రులకు రవినాయుడు ద్వారా రూ. లక్షను అందజేశారు. కష్టకాలంలో ఆదుకొన్నందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కుప్పాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా మార్చుతాం

– మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

కుప్పం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా మార్చుతామని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం డికెపల్లి, అర్బన్ కాలనీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్ర మాన్ని కమీషనర్ అధ్వర్యంలో నిర్వహించారు. రేషన్‌కార్డులు, గృహ నిర్మాణాలకు గాను అత్యధికంగా వినతులు వస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులకు తప్పక ఇళ్లు, పెన్షన్లు మంజూరు చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తప్పక లబ్ది కలిగిస్తామన్నారు. ఈసందర్భంగా పలు సమస్యలను అక్కడికక్కడే కమీషనర్ పరిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము, కౌన్సిలర్లు వేలు, జాకీర్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, మాజీ సర్పంచ్ డికెపల్లి మణి, నేతలు సోమశేఖర్, నబీ ఉల్లా, గనీ ఉల్లా, డివి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆవులనత్తం కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలి



కుప్పంరూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త మండలంలోని ఆవులనత్తం గేటు వద్ద నూతనంగా నిర్మించిన కాలనీలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని తెదేపా విస్తరణ కమిటీ సభ్యుడు కన్నన్, నేతలు ఎవి రవి, లీలా వెంకటేష్, చలపతి, స్థానిక నేతలు సామిడి, శివరాజ్‌లు రెస్కో అధికారి ప్రభాకర్‌ను కోరారు. గురువారం వారు కాలనీలో పర్యటించారు. కాలనీ వాసుల కోరిక మేరకు కాలనీలో నెలకొన్న విద్యుత్ లైన్ల ఏర్పాటు, బిల్లుల మంజూరు అంశంగా ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత డా॥ సురేష్‌బాబులతో చర్చించి ప్రజలకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## ద్రవిడ వర్సిటీలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

కుప్పం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త ద్రవిడ విశ్వవిద్యాలయంలో శుక్రవారం వర్సిటీ ప్లేస్‌మెంట్ సెల్ డా॥ అమ్ములు అధ్వర్యంలో బంగారుపేట మాన్యత కాలేజ్ వారు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులకు గాను ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు పిఆర్వో గణేష్‌మూర్తి తెలిపారు. పిజి, యుజి ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు సద్వి నియోగంచేసుకోవాలనికోరారు. వివరాలకు ప్లేస్‌మెంట్ అధికారి నెం 9494742930ను సంప్రదించాలని సూచించారు.

## కాణిపాకంలో స్వచ్ఛత హీ సేవ ర్యాలీ

**కాణిపాకం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం భాగంగా గురువారం ర్యాలీ నిర్వహించారు. ఆలయ ఈఓ పెట్టెం గురుప్రసాద్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా దేవస్థానం వద్ద స్వచ్ఛత హీ కార్యక్రమంను నిర్వహిస్తున్నారు. ఈమేరకు గ్రామంలో దేవస్థానం అధికారులు, సిబ్బందితో కలసి ర్యాలీ నిర్వహించారు. అలాగే ఆలయ ఈఓ గురుప్రసాద్, ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి, రవీంద్రబాబులు, ఆలయ సిబ్బందితో కలసి చీపురులు చేతబట్టి దేవస్థానం కళ్యాణకట్ట పరిసరాలను శుభ్రం చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓలు సూపరెండెంట్‌లు మల్లికార్జున, రంగస్వామి, కోదండపాణి, వాసు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్ళూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. నవజీవన్ ఆర్గనైజేషన్, సిసిపియు ప్రాజెక్టు ఆధ్వర్యంలో మీకు తెలుసా అనే కార్యక్రమంలో భాగంగా ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, వ్యాధి సంక్రమణం, నివారణ పద్ధతులు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.నాగభూషణం, నవజీవన్ ప్రాజెక్టు మేనేజర్ కె.బాలాజీ, ఓఆర్‌డబ్ల్యు మంజుల, నందిని, ఎఎన్ఎం హరిత, పిఇలు మరియమ్మ, శిరీష, రేవతి, ఉమా, వల్లిక తదితరులు పాల్గొన్నారు.

## బద్దిపూడికి ఘన నివాళి

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలో సీనియర్ రాజకీయ నేత, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బద్దిపూడి వేణుగోపాల్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి స్థానిక వైఎంఆర్‌సి క్లబ్ వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. వైఎంఆర్‌సి శాశ్వత అధ్యక్షునిగా పనిచేసి, క్లబ్ అభివృద్ధితో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషించి శ్రీచెంగాళమ్మ ట్రస్టుబోర్డు ఛైర్మన్‌గా సేవలు అందించిన బద్దిపూడిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాసంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మాదరపాక బాలసుబ్రహ్మణ్యం, బద్దిపూడి ధనంజయరెడ్డి, తన్నీరు శేషగిరిరావు, సెంథిల్‌కుమార్, శ్రీరాములు యాదవ్, కుమారస్వామి, వెంకురెడ్డి, సుబ్బారెడ్డి, ఆలపాటి ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వినాయకుని గ్రామోత్సవం

కోట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

11 రోజుల పాటు విశేష పూజలందుకున్న ఆదిదేవుడికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికి గంగమ్మ ఒడికి చేర్చారు. గురువారం స్థానిక చెన్నకేశవస్వామి ఆలయంలో గణేష్ శోభాయాత్ర ఘనంగా జరిగింది. గణేష్ నిమజ్జన వ్యవస్థాపక ఛైర్మన్ మంగాపురం రమేష్‌బాబు, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిలు ఈ యాత్రలో పాల్గొన్నారు. ముందుగా వినాయకుడికి రమేష్‌బాబు, శ్యాంప్రసాద్‌రెడ్డిలు కొబ్బరి కాయలు కొట్టి యాత్రను ప్రారంభించారు. డప్పు వాయిద్యాలు, బాణాసంచా వేడుకలతో యువత నృత్యం చేస్తూ యాత్ర ముందు కొనసాగింది. గ్రామ పురవీధుల్లో భక్తులు స్వామివారికి మొ క్కులుచెల్లించారు. అనంతరంవాకాడు మండలం తూపిలిపాలెం వద్ద సముద్రంలో వినాయకుని నిమజ్జనం చేశారు.

## చిట్టేడు పిఎసిఎస్‌లో మహాజన సభ

కోట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



కోట మండలం చిట్టేడులోని పిఎసిఎస్‌లో అఫిషియల్ పర్సన్ ఇన్‌ఛార్జ్ ఎన్.శ్యామ్‌కుమార్, సంఘ సిఇఓ ఇ.రామారావుల అధ్యక్షతన మహాజనసభ జరిగింది. ఈ సమావేశంలో సంఘ సభ్యుల కెవైసి, కెవైసి లేని సభ్యుల సభ్యత్వం రద్దు, పిఎసిఎస్ కంప్యూటరీకరణ, సిఎస్‌సి ట్రాన్సాక్షన్ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మెంబర్ అయిన చాపల శ్రీనివాసులు, కోట డిసిసిబి అసిస్టెంట్ మేనేజర్, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, కొత్తపాలెం సిఇఓ, సిద్దవరం సిఇఓ, తిన్నెలపూడి సిఇఓ, సిబ్బంది, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పాటిస్తే అంటువ్యాధులు ప్రబలవు

ఎంపిడివో వినీల్ కుమార్

బాలాయపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటిస్తే అంటువ్యాధులు రావని ఎంపిడిఓ డిజె వినీల్ కుమార్ తెలిపారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా బాలాయపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు రావని సూచించారు. అన్నం తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి లీలావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాంబట్టు వద్ద మూడు టిప్పర్లు స్వాధీనం

తడ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

తడ మండలం మాంబట్టు చెరువులు అక్రమంగా గ్రావెల్ తీసి తరలిస్తున్న మూడు టిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు గురువారం పోలీసులు తెలిపారు. ఆ గ్రామ విఏఓ ఉషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ వాహనాలనుస్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనాలను పోలీసుస్టేషన్‌లో ఉంచామని పోలీసులు చెప్పారు.

## బిఎస్ఎన్ఎల్‌కు పూర్వవైభవం

కోట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త

ప్రభుత్వ రంగ సంస్థ సంచార్ నిగమ్ లిమిటెడ్ ( బీఎస్ఎన్ఎల్ )కు పూర్వ వైభవం వస్తోంది. ఇన్నాళ్లు 2జీ,3 జీతో వెనకబడిన సంస్థ ఇప్పుడు 4జీ సేవలతో దూసుకుపోతూ ప్రైవేటు రంగ సంస్థలకు సవాల్ విసురుతోంది. వినియోగదారుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. గతేడాది సంస్థ ఉద్యోగులు కొందరు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ తీసుకున్నారు. సంస్థ ప్రైవేటే పరం అవుతుందని ప్రచారం సాగింది. ఈ తరుణంలో వినియోగదారులు ఇతర ప్రైవేటు సంస్థలను ఆశ్రయించారు. ఉన్నట్టుండి ప్రైవేటు సంస్థలు సేవలు ధరలు విపరీతంగా పెంచాయి. ఈ దశలోనే పలు సంస్కరణలతో బీఎస్ఎన్ఎల్‌ను ప్రక్షాళన చేసి బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో వినియోగదారులు ఆ సంస్థ వైపు మొగ్గుచూపుతున్నారు. బీఎస్ఎన్ఎల్‌లో రూ. 10 నుంచి రూ 3 వేల వరకు ధరలతో 12 రకాల పథకాలు అందుబాటులో ఉన్నాయి. ధరలు పెంచకపోవడమే కాకుండా ప్రైవేటు కంపెనీలకు ధీటుగా 4 జీ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తుండటం వినియోగదారులు ఆకర్షిస్తోంది.

**అనూహ్య స్పందన :**

బీఎస్ఎన్ఎల్ కు అసాధారణ రీతిలో ఆదరణ పెరుగుతోంది. ఈ రెండు నెలల్లో నే వినియోగదారులు సంఖ్య గణనీయంగా పెరిగింది. వైపై సేవలు నాణ్యత పెంచేందుకు ఫైబర్ టూ హోమ్ కనెక్షన్లు ఇస్తున్నారు. ఉద్యోగులు సైతం సంస్థ సేవలను ప్రజల్లో తీసుకెళ్తున్నారు. ప్రదర్శనలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఉచితంగా సిమ్ కార్డులు అందిస్తూ ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు. అతి తర్వలోనే 4జీ సేవలను ప్రజలకు అందిస్తామని ఎఇ తెలిపారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

ప్రిన్సిపాల్ శారద భాయ్ చౌదరి

వెంకటగిరి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ జూనియర్ గురుకుల కళాశాల (బాలురు వెంకటగిరి) లలో ఫిజిక్స్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ శారదా బాయ్ చౌదరి తెలిపారు. ఈ నెల 21వతేది సాయంత్రం నాలుగు గంటల లోపల కళాశాల కార్యాలయం వద్ద అందజేయాలని ఆమె కోరారు. గెస్ట్‌ప్యాకెట్‌పద్ధతిలోనియమిస్తున్నట్లు తెలిపారు. 8712625075నంబర్‌కు సంప్రదించాలని ఆమె కోరారు.

## యువత ధార్మిక కార్యక్రమాల వైపు దృష్టి సారించాలి

శ్రీ సత్యసాయి బాల వికాస్ ఇంచార్జి రాజేశ్వరి

గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



యువత ధార్మిక కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని నెల్లూరు జిల్లా శ్రీ సత్యసాయి బాల వికాస్ ఇంచార్జి రాజేశ్వరి పేర్కొన్నారు. గూడూరు పట్టణంలో సనత్ నగర్‌లో శ్రీ సత్యసాయి స్పిరిచువల్ అండ్ సర్వీస్ సొసైటీ, సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం వేద పారాయణ, భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి రాజేశ్వరి మాట్లాడుతూ భగవంతుని కొరకు జీవించడం సేవ అని, భగవంతునితో జీవించడం నిజమైన విద్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తీరివీధి సుబ్బారావు, భవాని, దాము, ప్రతాప్, 63 మంది భక్తులు పాల్గొన్నారు.

## ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఐ పున: ప్రారంభం

గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



గూడూరులోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగాణంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ బ్రాంచ్ ఉపాధ్యాయులకు, విద్యార్థినీ విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండటానికి సిఎస్ఐ చాప్టర్ పున:ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా. వేణు మాధవ్ మాట్లాడుతూ సిఎస్ చాప్టర్ పున:ప్రారంభం ఈ చాప్టర్ ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకుని మా జ్ఞానాన్ని సంపాదించుకోవాలని కోరారు. కళాశాల అకడమిక్ డీన్ డా. ఎం. రాజయ్య ఈ సిఎస్ఐ చాప్టర్ ద్వారా ఎటువంటి ఈవెంట్స్ ఆర్గనైజ్ చేయవచ్చు వాటి ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. సిఎస్ఈ చాప్టర్‌తో మెంబర్ షిప్ తీసుకున్న వారిని అభినందించారు. సిఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు చాలా అత్యుత్సాహంగా మెంబర్‌షిప్ తీసుకున్నారని అన్నారు. డా. ఎం. రాజయ్య, ప్రొఫెసర్ కె. రాజేష్, డా. పద్మావతి, ప్రొ. పివిఆర్‌కె మూర్తి, డాక్టర్ ఇమ్మానుయేలు, చక్రవర్తి, జయరామయ్య, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## చికిత్స కోసం రాజనేని రామానాయుడు ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం

చిల్లకూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



మండల పరిధిలోని చేడిమాల గ్రామంలో ఏర్పాటు చేసి ఉన్న రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గ్రామానికి చెందిన యనమల ప్రభాకర్ రొయ్యలగుంట వద్ద కూలీ పనుల కోసం వెళ్లి పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు తూములో పడి కాలు విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న ట్రస్టు కార్యదర్శి రాజనేని రామానాయుడు, కమిటీ సభ్యులు 20 వేల రూపాయిలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



గూడూరు రూరల్ పరిధిలోని తాళమ్మ గుడి వెనుక ప్రాంతంలోని ఓ రైతుకు చెందిన పొలంలో ఉన్న రేకుల షెడ్ వద్ద పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడని సమాచారం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు మృతుడు పొదలకూరు ప్రాంతానికి చెందిన మస్తాన్ (63)గా గుర్తించామన్నారు. ఇతన గత రెండు సంవత్సరాలుగా గూడూరు పట్టణానికి చెందిన ఓ రైతు వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారన్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## నారా లోకేష్‌కు 2వ విడత విరాళం అందజేసిన ఎమ్మెల్యే పాశం

గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



వరద బాధితుల సహాయార్థం గూడూరు నియోజకవర్గం నుండి 2వ విడతగా సేకరించిన 6,38,432 రూపాయిలు చెక్కులను, నగదును రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అందజేశారు. మంగళగిరిలోని సికె కన్వెషన్ హాల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనపై జరుగుతున్న సమావేశంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ బాబు శాసన సభ్యులకు అభినందనలు తెలిపి, వరద బాధితుల కోసం గతంలోను గూడూరు నియోజకవర్గం నుండి అధిక మొత్తంలో విరాళాలు తీసుకొచ్చి అందించారు. 2వ విడతగా మరల సహాయం అందిస్తున్నారు. సహాయం అందించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.

## ఆగని మట్టి, ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా

పెళ్లకూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



పెళ్లకూరు మండలంలో మట్టి, ఇసుక, గ్రావెల్ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెళ్లకూరు మండలంలో తరచూ అక్రమ రవాణాకు పాల్పడుతూ చెలరేగిపోతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీటిని నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో వెలుగు చూస్తున్న అక్రమ దందాలపై మండల ప్రజల్లో చర్చనీయాంశమైంది. రోసనూరు సాగునీటి చెరువులో గత రెండురోజులుగా అర్ధరాత్రి సమయంలో భారీ ఎత్తున టిప్పర్లు, జేసీబీలతో అక్రమంగా మట్టి రవాణా సాగిస్తున్నారు. అలాగే మండలంలోని కలవకూరు, ముమ్మారెడ్డిగుంట, పుల్లూరు గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. ఆయా గ్రామాల్లో ఇసుక రవాణా గొడవలకు తావిస్తోంది. ఈ అక్రమ రవాణాపై జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బీజేపి సభ్యత్వాలు విజయవంతం చేయండి

బిజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్

గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

బీజేవైఎం గూడూరు ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు, రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడు మిట్ట వంశీ ఆదేశాల మేరకు, బిజెపి జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, బీజేవైఎం తిరుపతి జిల్లా అధ్యక్షులు కిషన్ రెడ్డి సూచనల మేరకు గూడూరు రెండవ పట్టణ పరిధిలో సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా గూడూరు పట్టణంలో యువత చేత బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయాలతో ముందుకెళుతూ భారతదేశాన్ని విశ్వ గురువుగా చేయాలనే తపిస్తూ ముందుకెళ్తునటువంటి సందర్భంగా పార్టీ బలోపేతం కోసం అదే విధంగా పార్టీని ముందుకు తీసుకువెళ్లే భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం బిజేవైఎం నగర అధ్యక్షులు శివ శంకర్ మాట్లాడుతూ ప్రతి బూతు కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని యువత కూడా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వంలో నమోదు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం నగర ఉపాధ్యక్షులు ప్రణయ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కార్తిక్, బీజేవైఎం నాయకులు కిరణ్, మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు మొబైల్ ఫోన్లను అవసరం మేరకే వినియోగించుకోవాలి

–డాక్టర్ కె.సునీత



**తిరుపతి విద్య, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ అండ్ స్టూడెంట్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో యుక్త వయస్సు లోని బాలికల వ్యక్తిగత పరిశుభ్రత, పునరుత్పత్తి ఆరోగ్యం అనే అంశం పై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి నారాయణమ్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినిలు వ్యక్తిగత శుభ్రతతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని తెలిపారు. డాక్టర్ కె సునీత ప్రముఖ గైనకాలజిస్ట్, శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల, తిరుపతి వారు విచ్చేసి ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. స్త్రీలు ఆర్థికంగా స్థిరత్వాన్ని పొందినప్పుడు కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. .విద్యార్థినిలు మొబైల్ ఫోన్లను అవసరం మేరకే వినియోగించుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ సభ్యులు డాక్టర్ జి పద్మజ, డాక్టర్ లక్ష్మీదేవి, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ విజయకుమారి, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ అన్నమ్మ, డాక్టర్ కె.పి పద్మజ, డాక్టర్ వసుధ, డాక్టర్ శిరీష, అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వాడకంపై 2కె రన్ ర్యాలి!

పరుగులు తీసిన పోలీసులు



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పోలీసులు డివైయస్పి నరసింహామూర్తి సారధ్యంలో గురువారం ఉదయం మత్తుపదార్థాల వాడకంపై కలిగే అనార్థలపై అవగహన సందర్భంగా ఈ కె ర్యాలిని నిర్వహించారు. ర్యాలి పట్టణంలోని ద స్కూల్ గ్రౌండ్ నుంచి వియంసి సర్కిల్, జయరామారావువీధి, గాలిగోపురం, రాజగోపురం, జలవినాయక ఆలయం, పొన్నాలమ్మ ఆలయం, ఎపి సీడ్స్ సర్కిల్, నుంచి బైపాస్ మీదుగా స్కిల్ ఇంజనీరింగ్ కళాశాల వరకు సాగింది. మొత్తం 4కిలో మీటర్లు నిర్వహించిన 2 కె రన్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు, పుర ప్రముఖులు హాజరై రన్ జరిపారు. ఈ రన్ను ప్రారంభించిన ఎస్‌డిపిఓ నరసింహామూర్తి పావురాన్ని ఎగుర వేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో యువకులు అధిక భాగం మత్తు పదార్థాలను వాడకానికి అలవాటు పడుతున్నారు. దాని వల్ల ఎన్నో అనర్థాలకు గురౌతున్నారు. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నా ప్రజా సహాకారం లేనిదే ఏదీ విజయవంతం చేయలేమన్నారు. నేరాలు జరగకుండా ఉండాలంటే నేరాల పట్ల అవగాహన అవసరం అన్నారు. ఈ 2కె రన్‌లో సిఐ డి.గోపి, వెంకటేశ్వర్లు, తిమ్మయ్య, రవి నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ చొరవ పేదవానికి వైద్యం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి చొరవతో ఓ నిరుపేద మైనారిటి నాయకునికి మెరుగైన వైద్య సదుపాయాలు అందాయి. దాంతో మైనారిటిలో ఎంఎల్ఏకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన హుమయూన్ అనే కార్యకర్తకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. నిరుపేద అయిన హుమయూన్ కుటుంబం ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉండగా ఆతన్ని తిరుపతిలోని స్విమ్స్‌కు తరలించారు. చేతిలో చిల్లిగవ్వలేక వైద్యసదుపాయం ఎలా అందించాలో తెలియక తల్లడిల్లుతున్న కుటుంబానికి 'నేనున్నానని' శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ధైర్యం చెప్పారు. స్విమ్స్ డైరెక్టర్‌కు ఫోన్ చేసారు. హుమయూన్ నిరుపేద అని కుటుంబ పోషణకు ఆయనే ముఖ్యమని అయితే దురదృష్టవశాత్తు ఆతనికి బ్రేయిన్ స్ట్రోక్ వచ్చినట్లు ఆతని వైద్యాన్ని ఎన్‌టిఆర్ ఆరోగ్య శ్రీ ప్రాణ దానం పథకం కింద సహాయం అందుతుందని డైరెక్టర్‌కు వివరించారు. ఈ మేరకు రాష్ట్రమైనారిటి కార్యనిర్వాహక కార్యదర్శి షాకిర్ అలి, పట్టణ మైనారిటి అధ్యక్షుడు షఫీలు స్విమ్స్‌లో హుమయూన్‌ను పరామర్శించారు.

## జనసేన ఆధ్వర్యంలో అన్నదానం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలో డొక్కాసీతమ్మ స్ఫూర్తితో స్థానిక జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోట సారధ్యంలో నిరుపేదలకు అన్నదానం జరిపారు. గురువారం ఆర్‌టిసి బస్టాండు వద్ద అన్నదానం కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కోట వినూత మాట్లాడుతూ ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కాసీతమ్మ సూర్తితో శ్రీకాళహస్తిలో పది వారాలుగా 300 సెంటర్లలో అన్నదానం జరుపుతున్నట్లు వివరించారు. పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, కావలి శివకుమార్, తోట గణేష్, రవికుమార్‌రెడ్డి, లక్ష్మి, రాజ్యలక్ష్మి, కవిత, జ్యోతిరామ్, సురేష్, దినేష్, మణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌కు సంబంధించి మీకు తెలుసా?

స్టెప్స్ సారధ్యంలో అవగాహన

శ్రీకాళహస్తి రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం వేడాం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 'ఎయిడ్స్‌కు సంబంధించి మీకు తెలుసా'? అనే కార్యక్రమాలను స్టెప్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సారధ్యంలో నిర్వహించారు. గురు వారం సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ పి.ప్రమీలమ్మ వి ద్యార్థులకు అవగాహన కల్పించారు. సంస్థ మేనేజర్ భాస్కర్ విద్యార్థులకు దిశ దేశ నిర్దేశం చేస్తూ హెచ్‌ఐవి అంటే ఏమిటి? ఈ వ్యాధి ఎలా వస్తుంది? ఎలా వ్యాపించుదు? రాకుండా ముందు జాగ్రత్తలు ఏమిటి? ఎయిడ్స్ సోకిన వారిపట్ట వివక్షత చూపకుండా చిన్న చూపు చూడకుండా కలసి మెలసి జీవించాలన్నారు. స్టెప్స్ అవుట్ రీచ్ వర్కర్ సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.పి చలం, ఇన్‌చార్జి చెన్నయ్యల పర్యవేక్షణలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## ఆక్రమణలను అడ్డుకట్ట వేస్తాం..తహాశీల్దార్

–కబ్జారాయుళ్ళపై క్రిమినల్ కేసులు



.తొట్టంబేడు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఆక్రమణలకు అడ్డుకట్ట వేస్తామని తొట్టంబేడు తహాశీల్దార్ మధుసూధనరావు తెలిపారు. బసవయ్యపాళెం బైపాస్‌రోడ్డు ఎస్ఎస్ కళ్యాణమండపం ఎదురుగా ఉన్న సర్వేనంబర్ 52లో ఆక్రమణలు జరుగుతున్నట్లు పిర్యాదు రావడంతో స్పందించిన తహాశీల్దార్ సచివాలయ సర్వేయర్‌తో కలసి పరిశీలించి సమగ్ర సర్వేచేశారు. గతంలో ఇక్కడ కొందరు రియల్‌వ్యాపారులు తమ చేతివాటాన్ని ప్రదర్శించి ప్రభుత్వ భూముల్లో చదును చేసిన స్థలంలో రాళ్ళు నాటడడంతో వాటిని తొలగించి ప్రభుత్వ భూములని బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. అయితే కొందరు కబ్జారాయుళ్ళు వాటిని తొలగించి పడేసి తిరిగి దందా మొదలుపెట్టారు. ఇక్కడ రాళ్ళు వేసి కొందరికి అమ్మివేసినట్లు సమాచారం. ఇక కాలువపోరంబోకు భూముల్లో కూడా ఆక్రమణలు మొదలు పెట్టారు. మెయిన్‌రోడ్డులో ఉన్న కల్లాంమిట్ట ఇప్పటికే ఆక్రమణలకు గురికాగా తాజాగా కబ్జాదారులు కన్ను ప్రభుత్వ భూములపై పడింది. పక్కనే ఉన్న సెటిల్‌మెంట్ భూముల నంబర్లకు సబ్‌డివిజన్లు నంబర్లు వేసి విక్రయించేస్తున్నారు. ఈభూములను కొందరు ఉపాధ్యాయులు కూడా కొనుగోలు చేసినట్లు సమాచారం. గురువారం సర్వేనంబర్ 52లో 0.80 సెంట్లు మాత్రమే ఆక్రమణలకు గురైందని తేల్చిచెప్పారు. ఇక్కడ ఆక్రమణలకు గురికాకుండా ట్రెంచ్‌ను ఏర్పాటు చేసి అక్రమణలకు అడ్డుకట్ట వేస్తామని కబ్జారాయుళ్ళపై క్రిమినల్ కేసులు పెడుతామన్నారు. సర్వేలో సచివాలయ సర్వేయర్ రాఘవ, అధికారులు పాల్గొన్నారు.

## పశువుల మేతబీడు పోరంబోకు భూములకు బోర్డు ఏర్పాటు

తొట్టంబేడు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలం కబ్జారాయుళ్ళకు వరంగా మారిపోతోంది. ఈనేపధ్యంలో ఓవైపు రియల్ వ్యాపారులు, మరో వైపు కబ్జారాయుళ్ళు ఖాళీ స్థలం కనపడితే కబ్జాచేసి ఎంచక్కా ప్లాట్లు వేసి అమాయకులకు అమ్మివేస్తున్నారు. ఈనేపధ్యంలో మండలంలోని సాంబయ్యపాళెం గ్రామం సర్వే నంబర్ 154లో 109.87 ఎకరాలు పశువుల మేతబీడు పోరంబోకు ప్రభుత్వ భూమిగా పేర్‌అడంగల్‌లో నమదై ఉందని ఈభూములను ఆక్రమిస్తే కఠిన చర్యలుతీసుకుంటామన్నారు. ఈభూముల్లో ఎవ్వరికి డికెటి పట్టాలు ఇవ్వలేదని ఈభూముల్లో ఎవరైనా ప్రవేశిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పెక్లీబోర్డును ఏర్పాటు చేశారు. విఆర్‌ఓలు మువర్ణ, ఎస్.చరిష్మా, మునికుమారి, సచివాలయ సర్వేయర్ సుకన్య, విఆర్‌ఏ భవానీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూశాఖ విఫలం

.శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



ప్రజా సమస్యలలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు విఫలమవుతున్నారని పార్టీ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశంలో గురవయ్య అన్నారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. ఆర్‌డిఓకు భూ సమస్యలపై అనేక సార్లు వినతిపత్రం అందించినప్పటికీ పరిష్కారం చూపలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ భూములను కొనుగోలుకు ప్రయత్నం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తులసీరాజన్ మించల శివకుమార్, మోహన్‌రెడ్డి, గోపి, శ్రీనివాసులు, మురళీఅగ్గయ్యప్ప, మునిచందునాయకుమునిరాజపాల్గొన్నా రు .

## అహోబిల పీఠాధిపతి

**తిరుమల, సెప్టెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** అహోబిలమఠం పీఠాధిపతి శఠగోప రంగనాథయతీంద్ర మహాదేశికన్ తిరుమలలో చేపట్టిన చాతుర్మాస్యసంకల్పం దీక్ష గురువారం ముగిసింది. ప్రపంచశాంతి, లోకక్షేమం కోసం అహోబిలజీయరు స్వామి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రెండు నెలలకాలంలో తిరుమలలోని అహోబిలమఠంలో పీఠాధిపతుల సమక్షంలో వేదం, దివ్యప్రబంధ, విద్వత్సదస్సులు విజయవంతంగా జరిపారు. దేశం నలుమూలల నుండి పండితులు ఈ సదస్సులో పాల్గొన్నారు. టిటిడి ఈఓ జె.శ్యామలరావు దంపతులు గురువారం ఉదయం పీఠాధిపతి శఠగోప రంగనాథయతీంద్ర మహాదేశికన్‌ను దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. స్వామివారికి పండ్లు, పూలు సమర్పించారు. తిరుమల ఆలయ అభివృద్ధికి అహోబిలమఠం చేస్తున్న సేవలు గురించి చర్చించారు. టిటిడి సహకారంలో చాతుర్మాసదీక్ష విజయవంతంగా పూర్తిచేశానని స్వామి తెలిపారు.

## జాతీయ పోషకాహార కార్యక్రమాల అవగాహన కార్యక్రమం



**తిరుపతి విద్య, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో జరుపబడే జాతీయ పోషణ మాసోత్సవాలు లోభాగంగా చంద్రగిరిలోని మోడల్ రూరల్ హెల్త్ రీసెర్చ్ యూనిట్ –ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో గురువారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నర్సింగ్ కాలేజీ మొదటి సంవత్సరం నర్సింగ్ విద్యార్థినులకు జాతీయ పోషకాహార కార్యక్రమాలు గురించి ఒక అవగాహన కార్యక్రమం నిర్వహింపబడినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎం.ఆర్.హెచ్.ఆర్.యు శాస్త్రవేత్తలు డా.యు.వి ప్రసాద్ మరియు డా.జి.వెన్నల సాహితి మాట్లాడుతూ భారతదేశం యొక్క ప్రజల పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడానికి, వారి ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగుపరచడానికి జాతీయ పోషకాహార కార్యక్రమాలు చాలా అవసరం అని, దేశ అభివృద్ధికి పోషకాహార లోపాన్ని పరిష్కరించడం చాలా ముఖ్యం అని అన్నారు. .ప్రజలకు పోషకాహారం అందించడం కోసం ప్రభుత్వం, విటమిన్ ఎ సప్లిమెంట్ లు అందించడ, రక్తహీనత రహిత, భారత్, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ మధ్యాహ్న భోజనం పథకం, నేషనల్ అయోడిన్ లోపం యొక్క వీక్లీ ఐరన్ ఫోలిక్ యాసిడ్ సప్లిమెంట్, ఆహారంలో సూక్ష్మ పోషకాలను కలపడం, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ పోషణ్ అభియాన్ వంటి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నది అని సోదాహరణాలతో వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గంగాభవాని పాల్గొన్నారు.

## డీకేటీ భూములను నిరుపేదలకు పంపిణీ చేయండి



**విజయపురం, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** గ్రావెల్‌కు కేటాయించిన డీకేటీ భూములను రద్దు చేసి నిరుపేదలకు భూ పంపిణీ చేయాలని మండలంలోని పాతార్కాడు వాసులు ఆర్డీవో వెంకటరెడ్డిని కోరారు. గురువారం మండలంలోని పాతార్కాడు గ్రావెల్ తరలించే ప్రాంతంలో ఆర్డీవో సమక్షంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కోసం గ్రామసభ నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో కొందరు రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని పశువుల మేతకు కేటాయించిన భూములను గ్రావెల్ తరలించడానికి అనుమతి తీసుకున్నారని, ఆ భూములను గుర్తించి వాటిని పూర్తిగా రద్దు చేసి నిరుపేదలకు భూ పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో నగరి రూరల్ సీఐ భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ అశోక్, మండల సర్వేయర్ శేఖర్, వీఆర్వోలు షణ్ముగం, మేఘనాథం, పర్యావరణ నియంత్రణ అధికారులు, సర్పంచ్ బొబ్బిలి, మాజీ సర్పంచ్ నాగభూషణం యాదవ్, గ్రామస్తులు బాలసుబ్రహ్మణ్యం, సురేష్‌బాబు, సుబ్రహ్మణ్యయాదవ్, కోనేటి హరికృష్ణ, శేఖర్‌రాజు, రాధా తదితరులు పాల్గొన్నారు.

## కోసలనగరంలో తాగునీటి సమస్య పరిష్కరించండి

విజయపురం, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:

మండలంలోని కోసలనగరంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో వారం రోజుల పాటు ఇళ్ళత్తూరు పైలెట్ ప్రాజెక్టు నీరు సరఫరా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైలెట్ ప్రాజెక్టు నీరు సక్రమంగా సరఫరా కాకపోవడం వలన తాగడానికి యోగ్యంగా లేని చెరువు నీటిని తాగి రోగాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. ఈ విషయమై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఫ్లెక్సీ బోర్డుల రూపంలో వాహనాలకు పొంచి ఉన్న పెనుప్రమాదం



నిద్రావస్థలో నేషనల్ హైవే సేఫ్టీ అథారిటీ

పాకాల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

పాకాల మండలం దామలచెరువు మీదుగా వెళ్లేటువంటి చిత్తూరు – కర్నూల్ నేషనల్ హైవే వెంబడి రోడ్డుకు ఇరువైపులా రోడ్డుకు ఆనిచ్చి ఇష్టానుసారంగా స్థానిక వ్యాపారులు తమ వ్యాపార ప్రకటనల కోసం శాశ్వత ఫ్లెక్సీ బోర్డు ఏర్పాటు చేయడం కారణంగా ఈ మార్గంలో ప్రయాణించే భారీ వాహనదారులు ఒక అవసరార్థం తమ వెహికల్స్ రోడ్డు పక్కకు ఆపలేని పరిస్థితి ప్రస్తుతం నెలకొని ఉంది. వాహనాలను మెయిన్ రోడ్డుపైనే పలు సందర్భాలలో పార్కింగ్ చేయాల్సి వస్తోంది. వాహనదారులు టౌన్ పరిధిలో రాత్రి పూట తమ వెహికల్ రోడ్డు పక్కన పార్కింగ్ కొరకు కొంత కాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైవేల వెంబడి రోడ్డుకు రెండు మూడు అడుగుల దూరంలోనే పర్మినెంట్ ఫ్లెక్సీ బోర్డులకు ఏర్పాటుకు ఎన్‌హెచ్ వారు ఎలా అనుమతిస్తారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల వాహనాల నుంచి టోల్ చార్జీలు వసూలు చేసే వీరు భద్రత విషయంలో ఇంత నిర్లక్ష్యం తగదు అని పేర్కొన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి హైవేకి ఇరువైపులా ఏడాపెడా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డులను వెంటనే తొలగించాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారికి తగిన జరిమానా విధించాలని ఇకపై ఎలాంటి, ప్రమాదాలు జరగకుండా, చూడాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## పాకాల శ్రీకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు

పాకాల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



పాకాల మండలం పాకాల శ్రీకృష్ణ మందిరంలో గురువారం హరినామ వారోత్సవం, శ్రీ కృష్ణాజీ స్వామి తిరోభావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇస్కాన్ దేవస్థానం తిరుపతి అధ్యక్షులు రేవతి రమణ ప్రభు విచ్చేసి హరినామ సంకీర్తనలు, సామూహిక హరినామ జపం, భజనలు నిర్వహించారు. అనంతరం శ్రీ కృష్ణ సంపూర్ణ ప్రసాద వితరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకుని, భగవంతుని ఆశీర్వాదములు తీసుకొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామి వారి భక్తులు, పాకాల ప్రజలు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం పారిశుధ్య కార్మికులకు టిఫిన్ బాక్సులు వితరణ

రేణిగుంట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:

తన తండ్రి అంకం నాగరాజు మూడో వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు హెల్త్ సూపర్‌వైజర్, తెలుగునాడు వైద్య ఆరోగ్య ఉద్యోగుల యూనియన్ జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు మురళి గురువారం రేణిగుంట పంచాయతీ కార్యాలయంలో నిరుపేదలకు, పంచాయతీ పారిశుధ్య కార్మికులకు టిఫిన్ బాక్సులు వితరణ చేశారు. పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో దాదాపు 300 మందికి అన్నదాన ప్రసాదాన్ని తన కుటుంబ సభ్యులతో కలసి వడ్డించారు. అన్నదాన ప్రసాదన్న స్వీకరించిన ప్రతి ఒక్కరికి టిఫిన్ బాక్సులను అందజేశారు. కార్యక్రమంలో రేణిగుంట మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగేషం, మురళి సతీమణి విజయలక్ష్మి, సోదరుడు రమణ, కుమారులు చేతన్ సాయి, సాయి సుమంత్, అజయ్ తదితరులు పాల్గొనగా సర్పంచ్ నాగేషం మురళి దంపతులను ఘనంగా సత్కరిస్తూ తండ్రి రుణం తీర్చుకుంటున్న తనయునిగా మురళిని అభినందించారు.

## రుయా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యునిగా



బండ్ల లక్ష్మిపతి ప్రమాణస్వీకారం

తిరుపతి హెల్త్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

తిరుపతి అనంత వీధి సర్కిల్‌లోని బలిజసేన కార్యాలయంలో రుయా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేసిన బండ్ల లక్ష్మిపతిని బలిజసేన నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బండ్ల లక్ష్మీపతి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యపరిరక్షణ కొరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తరువాత బలిజ సేన అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ బండ్ల లక్ష్మీపతి భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అందుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కాట్ కృష్ణప్రసాద్, ప్రభాకర్, గురవయ్య, మధు, నరేంద్ర, ప్రేమ్ కుమార్, శివచెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తులు వితరణ చేసిన రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్

తిరుపతి క్రీడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్‌నాథ్ లింగుట్ల సౌజన్యంతో ప్రధానోపాధ్యాయులు కేశవులు నాయుడు చేతుల మీదుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగళం ట్రెండ్స్ విద్యార్థులైన క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనడానికి వీలుగా 80 మంది క్రీడాకారులకు టీ షర్టులు, డ్రాయర్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా దాత రమేష్ నాథ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉంటుందని ప్రతిభకు పదునుపెట్టి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో గెలుపొందాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు కేశవులు నాయుడు మాట్లాడుతూ ఇలాంటి దాతల స్ఫూర్తితో, సహకారంతో వ్యాయామ ఉపాధ్యాయులు సాంబశివ, రామకృష్ణల పర్యవేక్షణలో విద్యార్థులు నియోజకవర్గ స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటూ పాఠశాలకు మంచి పేరు తెస్తున్నారని మా విద్యార్థులకు క్రీడాదుస్తులను వితరణ చేయడం చాలా సంతోషంగా ఉందని దాత రమేష్ నాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు దాత రమేష్‌నాథ్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ మొగ్గిమేకల దేవరాజులు, వ్యాయామ ఉపాధ్యాయులు సాంబశివరావు, రామకృష్ణ, ప్రథమ చికిత్స శిక్షకులు సొప్పరాజు రత్న శేఖర్, కుమారి, తదితర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రియాజ్‌కు స్థాన చలనం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పట్టణంలో దీర్ఘకాలంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ రాక పోకలకు అంతరాయం లేకుండా ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నిర్వహించే ఎఎస్ఐ రియాజ్ బాషాకు స్థాన చలనం కల్గింది. గురువారం డివిజన్‌లోని పలువురు కానిస్టేబుల్స్‌కు బదిలీలు వచ్చింది. ఈ నేపథ్యంలో పట్టణంలో సుమారు 8 సంవత్సరాలుగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ వన్‌సైడ్ పార్కింగ్‌ను అమలు చేసారు. అయితే లాంగ్ స్టాండింగ్ అని రియాజ్‌బాషాను ఎర్రావారి పాళెంకు అటాచ్ చేస్తూ జిల్లా ఎస్‌పి ఉత్తర్వులు జారి చేసారు.

# తిరుపతి డివిజన్

## ఎట్టకేలకు ప్రభుత్వభూమి హెచ్చరిక బోర్డు ఏర్పాటు

తిరుపతిరూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు స్పందించి, ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కాకుండా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసారు. తిరుపతిరూరల్ మండలం కాలూరు క్రాస్ సర్వేనెంబర్ 69లో 2.08ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. రెవెన్యూ రికార్డుల్లో గుడి గుంటగా నమోదు కాబడి ఉంది. అయితే ఈ మధ్యకాలంలో ప్రభుత్వభూమిని చదును చేయగా రెవెన్యూ సిబ్బంది అడ్డుకున్న విషయం తెల్సిందే. తిరుపతిరూరల్ తహశీల్దార్ రామాంజుల నాయక్ ఆదేశాల మేరకు గురువారం విఆర్వో శ్రీనివాస్, విఆర్ఎ మణికంఠలు ప్రభుత్వభూమిలో హెచ్చరిక బోరున్డు ఏర్పాటు చేసారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ నిషేధించాలి

తిరుపతి విద్య సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:

విశ్వవిద్యాలయంలో కార్బన్ న్యూట్రాలిటీ, ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్తంగా స్వచ్ఛతాహి సేవ లో భాగంగా యూనిట్ 5 ప్రోగ్రాం ఆఫీసర్ మాధవి యూనిట్ 14 ప్రోగ్రాం ఆఫీసర్ వజిహాబాను యూనిట్ 16 ప్రోగ్రాం ఆఫీసర్ అనిత వాలంటీర్స్ తో కలిసి విశ్వవిద్యాల యంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు సేకరించడం జరి గింది. ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరు నిషేధించాలని ఆచార్య విద్యావతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు మనసా వాచా కర్మణా ప్లాస్టిక్ నిషేధించడంలో భాగం కావాలని ఉపకులపతి ఉమా, రిజిస్ట్రార్ రజిని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

చంద్రగిరి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



మండల పరిధిలోని మామండూరు వద్ద ఆగివున్న ట్యాంకర్‌ను ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో రవికుమార్ (32) అక్కడికక్కడే మృతి చెందాడు. ఎం.కొంగరవారిపల్లి కాలనీకి చెందిన రవికుమార్ చంద్రగిరిలో సినిమా థియేటర్‌లో పనిచేస్తున్నాడు. వ్యక్తిగత పనుల నిమిత్తం బుధవారం తిరుపతికి వెళ్ళి తిరిగి గురువారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో ఇంటికి వెళుతుండగా మామండూరు వద్ద సర్వీసు రోడ్డులో ఆగివున్న పాల ట్యాంకర్‌ను వెనుక నుండి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రవికుమార్ తీవ్రగాయాలపాలై మృతి చెందాడు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టారు.

## మహిళ మెడలో గొలుసు దోపిడీ



సత్యవేడు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:

సత్యవేటు పట్టణంలో పట్ట పగలే సినీ ఫక్కీలో మహిళ మెడ నుంచి బంగారు గొలుసు గుర్తు తెలియని దుండగులు దోచుకెళ్లిన సంఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. పట్టణంలోనే పిల్లలు గుడి వీధిలో నివసిస్తున్న అనసూయమ్మ వస్తువులు కొనుక్కోవడానికి నడుచుకుంటూ మార్కెట్‌కు వస్తుండగా ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు ఆమె వద్ద ఆగారు. అనసూయమ్మ మెడలోని బంగారు చైను చూపిస్తూ దొంగలు అధికంగా తిరుగుతున్నా రన్నారు. రాజస్థాన్ నుంచి వచ్చిన స్పెషల్ బ్రాంచ్ పోలీసులమంటూ మెడలోని బంగారు చైనుని తీసేయా లన్నారు. దీంతో గుర్తు తెలియని దుండగులు అనసూయమ్మ మెడ నుంచి బంగారు చైన్ తీసుకుని ఆమె కొంగులో బంగారు చైన్‌ని ముడి వేస్తున్నట్టు చూపిస్తూ రాళ్ళ సంచిని ముడి వేసి చైన్ దోచుకుని ద్విచక్రవాహనంపై పరారయ్యారు. వారు పరారైన మరుక్షణమే అనసూయమ్మ కొంగు విప్పి చూడగా రాళ్లు కనిపించింది. దీంతో ఆందోళనకు గురైన అనసూయమ్మ స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాదాపు నాలుగు సవర్ల బంగారం అపరహరణకు గురైంది. ఈ నేపథ్యంలో సీఐ మురళీ నాయుడు, ఎస్ఐ రామస్వామి సంఘటనా స్థలం చేరుకున్నారు. పట్టణంలోనే గంగ మెట్ట, సూపర్ మార్కెటపరిశీలించి అక్కడ సీసీ ఫుటేజ్ సేకరించే పనిలో పడ్డారు. దీనిపై బాధి తురాలు అనసూ యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రామస్వామి తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**సత్యవేడు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** సత్యవేటు పట్టణంలోని సన్ రైస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు ప్రాంగణంలో సెప్టెంబరు 29వ తేదీన మండల ముదిరాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మురళికోరారు. చెన్నై శంకర నేత్రాలయ వైద్య బృందంతో ఉచిత కంటి వైద్య శిబిరం జరుగు తుందన్నారు.

## అక్రమ ఇసుకపై శ్రీసిటీ పోలీసులు డేగ కన్ను

సత్యవేడు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:



తిరుపతి జిల్లా శ్రీసిటీ హైటెక్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బి.వి.శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించిన తరువాత చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతు న్నారు. ఇందులో భాగంగానే అక్రమ ఇసుక తరలింపుపై శ్రీసిటీ పోలీసులు డేగ కన్ను వేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం వరదయ్యపాళెం మండలం రాచకండి వద్ద శ్రీసిటీ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. మూడు లారీలు రావడంతో పోలీసులు వాటిని ఆపి తనిఖీలు చేయగా ఇసుక బయటపడింది. ఇసుక తరలింపుకు సంబంధించి ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో మూడు ఇసుక లారీలను సీజ్ చేసి శ్రీసిటీ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## విద్యార్థులు వ్యసనాలకు బానిసలు కాకూడదు : సీఐ

నగరి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:

విద్యార్థులు వ్యసనాలకు బానిసలు కాకూడదని విద్యార్థి దశ నుంచే ఒక నిర్దిష్టమైన లక్ష్యాని ఎంచుకుని అది సాధించేందుకు కృషి చేయాలని సీఐ మహేశ్వర్ అన్నారు. గురువారం శ్రీసూర్య జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆయన సైబర్‌క్రైమ్, మహిళా రక్షణ, డ్రగ్స్ అడిక్షన్‌పై అవగాహన ఏర్పరచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం ఒకవైపు మంచికి ఉపయోగపడుతున్నా మరోవైపు మనకు తెలియకుండా చెడు మార్గాల్లోకి తీసుకెళుతుందన్నారు. ఏది మంచి ఏది చెడు అన్నది గ్రహించి సన్మార్గంలో ప్రయాణించాల్సిన బాధ్యత విద్యార్థిపై ఉందన్నారు. అలాగే బైక్‌లపై ప్రయాణించేవారుతప్పనిసరిగాహెల్మెట్ వాడాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్ వాడకాన్ని తగ్గించాలన్నారు.

## సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

**నగరి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** మండలంలోని నాగరాజకుప్పం దారిలో జగనన్న కాలనీ గుట్ట వెనుక సారా విక్రయిస్తున్న శ్రీనివాసులు అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ మహేశ్వర్‌తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు ఆకస్మిక తనిఖీ నిర్వహించి సారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేయడంతో పాటు అతని వద్ద నుంచి ఐదు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## క్రిమేషన్ షెడ్డు పరిశీలించిన కమిషనర్



**నగరి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** నగరి పట్టణానికి చెందిన శ్మశాన వాటికలోని గ్యాస్ క్రిమేషన్ షెడ్డును మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. క్రిమేషన్ షెడ్డును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెస్తామన్నారు. ఆయన వెంట డీఈ నరేష్, ఏఈ రమేష్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ.10,500 విరాళం

నగరి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:



నగరి మండలంలోని ముడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు కలసి విజయవాడ వరద బాధితులు సహాయా ర్థం రూ.10,500 విరాళాలు సేకరించి సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఉపాధ్యాయులు, విద్యార్థులు విరాళాలు సేకరించగా స్థానికులు స్వచ్ఛందంగా విరాళాలు అందించినట్లు ప్రధానోపాధ్యాయులు పి.మురళీకృష్ణ తెలిపారు.

## నేడు ఉచిత కంటి చికిత్స శిబిరం

**పుత్తూరురూరల్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణంలోని టీబీ రోడ్డులో వెలసిన శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో నేడు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శంకర నేత్రాలయ ఆస్పత్రి చెన్నై మిషన్ ఫర్ విజన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు షిరిడీ సాయిబాబా నిత్య అన్నదాన సాంఘిక సేవా సమాజం వారు తెలిపారు. షుగర్ వ్యాధిగ్రస్తులకు కంటి సమస్యలు అధికంగా వస్తున్నందు వలన వారి యొక్క కంటి నరాలకు సంబంధించిన రెటీనా చికిత్సను చేయబడుతుందని తెలిపారు. వివరాలకు ఏపీముని సెల్ నెం.9059592200 సంప్రదించాలన్నారు.



## శతాధిక వృద్ధుడు మృతి

పుత్తూరురూరల్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణం తిరుపతి రోడ్డులో నివాసం ఉంటున్న కొణిదల కన్నయ్య నాయుడు గురువారం ఉదయం మృతి చెందాడు. ఆరోగ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు వహించిన ఆయన వందేళ్లు దాటినా తన పనులు తానే చేసుకుంటూ తీరిక సమయంలో పలువురికి పంచాంగం చూసి పెడుతూ అందరిని ఆశ్చర్య చకితుల్ని చేశారు. 101 ఏళ్ళ వరకు కాలంతో పరుగులు తీసిన ఆయన గురువారం మృత్యుఒడికి చేరుకున్నారు. ఆయన మృతికి పలువురు నివాళులర్పిం చారు. ఆయన కుమారుడు జయరామానాయుడు పుత్తూరులో ఫెర్టిలైజర్ షాపు నడుపుతున్నారు.

# లడ్డూ వివాదం !

## జంతువుల కొవ్వునూనె వాడారనే దుమారం

తిరుమల,సెప్టెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:
తిరుమల లడ్డూల తయారీలో ఆవునెయ్యికి బదులు గత ప్రభుత్వం, టిటిడి అధికారులు జంతువులకొవ్వునూనె వాడారనే సిఎం చంద్రబాబు ఆరోపణలు పెద్ద వివాదంగా మారాయి. దేవుని ప్రసాదం తయారీలో టిటిడి అధికారులు నెయ్యికి బదులు ఈ పాపం ఒడిగట్టారా?అనే ప్రశ్నలు ఇప్పుడు శ్రీవారి భక్తులను కలచివేస్తోంది. ముఖ్యమంత్రి ప్రకటనతో టిటిడి అధికారులు కూడా ఆలోచనలో పడ్డారు. పోటు విభాగం అధికారులు, సిబ్బంది కూడా ఒకింత ఖంగారు చెందుతున్నారు. అసలు నెయ్యికి బదులు జంతువుల నూనె వాడారా?అనేది ఇప్పుడు సామాన్యభక్తులను కలచివేస్తున్న విషయం. దీనిపై వైసిపి నేతలు, ప్రజాసంఘాలు కూడా తీవ్రంగానే స్పందించాయి. గతంలోనే లడ్డూలు నాణ్యత లేదనేది భక్తుల ఆరోపణలు. డయల్ యువర ఇఒకు ఫిర్యాదుచేసిన సందర్భాలు కోకొల్లలు.

**ఆ శ్రీవారే చూసుకుంటాడు: భూమన**

చంద్రబాబునాయుడు రాజకీయ పావుగా తిరుమలను వాడుకుంటున్నారని టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. తిరుమల లడ్డూప్రసాదం తయారీలో జంతువుల కొవ్వునూనె ఉపయోగిస్తే అది కలిపిన వారిని ఆ శ్రీవారే సర్వనాశనం చేస్తాడని అన్నారు. అది కలపలేదని తేలితే చంద్రబాబు



కుటుంబాన్ని దేవుడు సర్వనాశనం చేస్తాడని సంచలనం వ్యాఖ్యలు చేశారు. హిందూయేతర వ్యక్తిని విజిలెన్స్ కమిటీలో ఎలా నియమిస్తారని ప్రశ్నించారు.

**-నాసిరకం నెయ్యివాడకం మాజీ అధికారి పుణ్యమే: ఓవి రమణ**

గత ఐదేళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు విదేశాల నుండి బట్టర్ అయిల్ దిగెమతి చేసుకుని శ్రీవారి లడ్డూతయారీకి వినియోగించారని టిటిడి బోర్డు మాజీసభ్యుడు ఓవి రమణ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన తిరుపతిలో మీడియాతో మాట్లాడారు. ఒక మాజీ అధికారి పుణ్యమే లడ్డూలలో నాసిరకం నెయ్యి వాడకానికి కారణమని మండిపడ్డారు. ఇతర రాష్ట్రాల్లోనుండి కొనుగోలుచేయడం కమీషన్లకోసమేనన్నారు.

**-ఉద్యోగులను అవమానపరచడమే: కందారపు**

తిరుమల లడ్డూల తయారీలో జంతువుల కొవ్వును వినియోగించారని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు టిటిడి పోటు కార్మికులను, ఉద్యోగులను అవమానపరచడమేనని టిటిడి ఉద్యోగ కార్మికసంఘాల గౌరవ అధ్యక్షుడు కందారపు మురళి విమర్శించారు. టిటిడిలో పారదర్శక విధానం ఉందని, ప్రసాదాల తయారీలో పదార్థాల తనిఖీకి టిటిడిలో తనిఖీ ల్యాబ్ ఉందన్నారు. టిటిడి నాణ్యతప్రమాణాలకు తగ్గట్లు ఉంటేనే నెయ్యిని వినియోగిస్తుందన్నారు.

## నారా లోకేష్‌కు ఘన స్వాగతం

రేణిగుంట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌కు రేణిగుంట విమానాశ్రయంలో గురువారం ఘన స్వాగతం లభించింది. చిత్తూరు జిల్లా బంగారుపాళెంలో కిడ్నీ దయాలసిస్ యూనిట్‌ను ప్రారంభించడానికి వెళుతూ రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. నారా లోకేష్‌తో పాటు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి వచ్చారు. విమానాశ్రయంలో లోకేష్‌కు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, చిత్తూరు ఎంపీ ప్రసాద్‌రావు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే థామస్, అడిషనల్ ఎస్పీ నాగభూషణరావు, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి, బీజేపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనందకుమార్, శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి కోట వినుత, జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్, ప్రోటోకాల్ ఎస్‌డీసీ చంద్రశేఖర్, ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి, రేణిగుంట తహసీల్దార్ సురేష్‌బాబు, తదితరులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయంలో కలెక్టర్ వెంకటేశ్వర్, మంత్రి నారా లోకేష్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్‌కు 57,48,408 రూపాయల చెక్కును అందజేశారు. విమానాశ్రయం బయట టీడీపీ శ్రేణులు మంత్రికి పెద్ద ఎత్తున ఆహ్వానిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## గణనాధుని దర్శించుకున్న పలువురు ప్రముఖులు





కాణిపాకం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:
కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని గురువారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. చిత్తూరు డీఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి దంపతులు, శ్రీమహానంది దేవస్థానం ఈఓ శ్రీనివాసరెడ్డి దంపతులు, ప్రముఖ సినీ దర్శకుడు కొరటాల శివలు వేర్వేరుగా కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారి వెంట ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. ఈనెల 25న ఆలయంలో జరిగే కల్పవృక్ష వాహనసేవ సందర్భంగా భక్తులు వృక్షప్రసాదం పంపిణీ కార్యక్రమం వుంటుందని డీఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి, ఈఓ గురుప్రసాద్‌లు తెలిపారు.

### కాణిపాకంలో సాంస్కృతికం నీరాజనం

గురువారం జరిగిన యాళి వాహనసేవ సందర్భంగా స్థానిక ఆస్థాన మండపంలో దేవస్థానం, ఉభయదారుల సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి రాత్రి గ్రామోత్సవం వరకు ప్రఖ్యాత కళాకారులచే పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు నిర్వహించారు. ఈమేరకు భక్తీసంగీతం, హరికథలు, భరతనాట్యం, కూచిపూడి, పౌరాణిక నాటక ప్రదర్శనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే గ్రామోత్సవం ప్రారంభమైనప్పటి నుండి లంబాడి నృత్యాలు, పలు గ్రామాలకు చెందిన కళాకారులచే కోలాటాలు,చెక్కభజనలు వంటి కార్యక్రమాలను ప్రదర్శించారు.

## రైతు - కౌలు రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
గూడూరులో జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా రైతు - కౌలు రైతులు సమస్యలు కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలల కావస్తున్న రైతులకు ఇచ్చిన మామీలు ఇంతవరకు నెరవేర్చకపోవడంతో గూడూరు డివిజన్ రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్ ఆధ్వర్యంలో ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. అన్నదాత పెట్టుబడి సాయం 20 వేల రూపాయిలు అందించాలి, రెండు లక్షల రూపాయిలు వరకు రైతులు రుణాలు రద్దు చేయాలి, వ్యవసాయ మోటార్స్‌కు మీటర్ల రద్దు, జీవో 22 రద్దు చేయాలి, జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలి, గూడూరు పరిధిలో ఉన్న మల్రిపల్లి మడుగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలి, రైతులు పండించిన పంటకు మద్దతు ధర అర్హులైన రైతులకు ఉచితంగా 20000 రూపాయిలు ఇవ్వాలి, పై డిమాండ్లకు గూడూరు మాయాబజార్, నెల్లటూరు, సచివాలయం అలాగే గూడూరులోని డిప్యూటీ తహశీల్దార్ సురేంద్రకి వినతి పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు బివి రమణయ్య, ఎస్ సురేష్, అడపాల ప్రసాద్, రైతులు యద్దల మురళీ మోహన్ రెడ్డి అలియాస్ (చిన్న రెడ్డి) బత్తిన శ్రీనివాసులు, బి. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ ఫస్టియర్ ఫలితాల్లో పిఇఎస్ విద్యార్థుల ప్రతిభ

**- ఆరుమంది డిస్టింక్షన్లు.. 79మంది ఫస్ట్‌క్లాస్‌లో ఉత్తీర్ణత !!**



కుప్పం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త
విజయవాడ డా॥ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వారు విడుదల చేసిన ఎంబిబిఎస్ ఫస్టియర్ పరీక్షా ఫలితాల్లో కుప్పం పిఇఎస్ వైద్య కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు పిఇఎస్ వర్సిటీ చాన్సలర్ ప్రొఫెసర్ దొరస్వామి నాయుడు, పిఇఎస్ వైద్య కళాశాల డీన్, ప్రిన్సిపాల్ డా॥ హెచ్ఆర్ కృష్ణారావు పేర్కొన్నారు. 150మంది విద్యార్థులకు గాను 136మంది ఉత్తీర్ణులై 90.67శాతం ఫలితాలు సాధించారన్నారు. వైద్య విద్యార్థులు మాధవి 81.67శాతం, కళ్యాణి 79.11, తేజస్విని 78.78, సుజిత్‌రెడ్డి 77.33, సుమేధ ఎన్ని 76.89, షేక్ షాహిస్తా 75.22శాతం మేర మార్కులతో డిస్టింక్షన్లు సాధించారన్నారు. 6మంది డిస్టింక్షన్లు, 79మంది ఫస్ట్, 51మంది సెకండ్ క్లాస్‌లో ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ఈ ఫలితాలు తమ కళాశాలలో ఉన్న కఠిన శ్రమ, అంకిత భావం, అధ్యాపకుల నైపుణ్యం, మేనేజ్‌మెంట్ సహకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ కళాశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణంగా సహకరించడానికి నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. వైద్య విద్యార్థులను నైపుణ్యం కలిగిన వైద్య నిపుణులుగా తీర్చిదిద్దడమే తమ కళాశాల లక్ష్యమని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎంఎస్ డా॥ సుబ్రమణ్య, హెచ్ఒడిలు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్ర సాంకేతికాలపై మక్కువ చూపాలి

**- ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్**

కుప్పం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



విద్యార్థులు శాస్త్ర సాంకేతికాలపై మక్కువ చూపాలని ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం స్థానిక టేలర్ స్కూల్‌లో పూర్వ విద్యార్థుల సంఘం తరపున కరస్పాండెంట్ డా॥ సుదర్శన్ అధ్వర్యంలో సైన్స్, గణిత మేళాను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతన ం నుంచే గణితం, భౌతిక శాస్త్రంపై ఆసక్తి చూపితే భవిష్యత్తు వారిదేనన్నారు. ఆర్యభట్ట దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాంలు దేశ శాస్త్ర సాంకేతిక రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లారన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన పాఠశాల ఎన్నికల్లో పాఠశాల విద్యార్థి కెప్టెన్‌గా తొమ్మిదో తరగతి విద్యార్థి గిరీష్, వైస్ కెప్టెన్‌గా సభాఖానమ్‌లను ఎన్నుకున్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు ఏటా యాభైమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం పట్ల వక్తలు అభినందించారు. కార్యక్రమంలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేతలు డా॥ సురేష్‌బాబు, గోపీనాథ్, అగస్త్య ఫౌండేషన్ హెడ్ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సంగీత కన్నన్, నేతలు కన్నన్, డా॥ వెంకటేష్, పూర్వ విద్యార్థులు హాఫీజ్, శరవణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైల్వేలో శ్రమ దోపిడీ చేస్తోంది : శంకరరావు

రేణిగుంట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:
ప్రభుత్వం రైల్వేలలో శ్రమ దోపిడీ చేస్తోందని సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శంకరరావు అన్నారు. రేణిగుంట(తిరుపతి) రైల్వే గ్యారేజ్ రిపేర్ షాపు మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో మజ్దూర్ యూనియన్ సీఆర్ఎస్ బ్రాంచి అధ్యక్షుడు సదాశివరెడ్డి అధ్యక్షతన గురువారం యూనియన్ సభ్యుల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ సీహెచ్ శంకరరావు విచ్చేశారు. ముందుగా సీఆర్ఎస్ నార్త్ కాలనీ సౌత్ కాలనీలో క్వార్టర్స్‌లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. వర్క్‌షాపులో వివిధ విభాగాల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు యూనియన్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేలో ప్రభుత్వం నూతనంగా ఉద్యోగులను తీసుకోకుండా కాంట్రాక్టు పద్ధతిలో లేబర్ ద్వారా పని చేపిస్తూ శ్రమ దోపిడీ చేస్తుందన్నారు. ముఖ్యమైన విభాగాల్లో ప్రభుత్వ ఉద్యోగులు కాకుండా కాంట్రాక్టు విధానాన్ని అమలు చేయడం దేశ భద్రతకు ప్రమాదమని హెచ్చరించారు. రైల్వే కార్మికుల భద్రత కోసం మజ్దూర్ యూనియన్ అనేక పోరాటాలు చేసిందన్నారు. జరగబోయే యూనియన్ ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ సభ్యులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే వర్క్‌షాపు డివిజనల్ కార్యదర్శి బుచ్చిరెడ్డి, ఏడీఎస్, సీఆర్ఎస్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బాబు, అధ్యక్షులు సదాశివరెడ్డి, ట్రెజరర్ ముని కుమార్, మజ్దూర్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంపార్టుమెంట్లలో భక్తులకు అసౌకర్యం లేకుండా సేవలు

**-టిటిడి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి**



తిరుమల,సెప్టెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:
శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులను వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో గంటలతరబడి నిరీక్షించేలా పెట్టొద్దని, కంపార్టుమెంట్లు నిండితే ఎన్నిగంటలకు విడుదల చేయాలనే సమయం ఖచ్చితంగా ఉండాలని టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. భక్తులకు కంపార్టుమెంట్లలో నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, కాఫీ, తాగునీరు అందించాలన్నారు. విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులకు సమస్యలు రాకుండా చూడాలన్నారు. భక్తులకు టిటిడి అందిస్తున్న సౌకర్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. భక్తులతో మాట్లాడి దర్శనానికి ఎన్నిగంటలకు వచ్చారు. ఏంత సమయం నిరీక్షణ విషయాలు తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో అదనపు ఇఒ చౌదరి వెంట ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ అల్లంసురేంద్ర, వైకుంఠమ్ ఏఇఒలు శ్రీహరి, మునిరత్నం, ఏవిఎస్ఒ మనోహర్ ఉన్నారు.

## గాంధీ విగ్రహం ఏర్పాటుకు మార్కింగ్

**వార్తకు స్పందన**

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త
ఎట్టకేలకు శ్రీకాళహస్తిలోని తేరువీధిలో మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటుకు దేవస్థానం అధికారులు స్పందించారు. వార్త దినపత్రికలో గురువారం' శ్రీకాళహస్తి గాంధీ దేవస్థానం గోదాములో బందీ' అనే శీర్షికతో ప్రచురితమైంది. దాంతో ఇంజనీరింగ్ విభాగం కదిలింది. రాజగోపురం ఎదురుగా కొత్తగా ఏర్పాటు చేసిన దారి పక్కనే 'గాంధీ విగ్రహం' ఏర్పాటుకు మండపం నిర్మాణానికి పనులకు శ్రీకారం చుట్టారు. ఇక్కడ గాంధీ విగ్రహం ఏర్పాటుకు రూ.2లక్షలతో టెండర్లను 2023లో పిలిచారు. ఏజెన్సి ఫిక్స్ చేసారు. కానీ ఇంజనీరింగ్ విభాగం మార్కింగ్ ఇవ్వకుండా కాలయాపన చేసారు. గురువారం వార్త దినపత్రికలో ప్రచురితం కావటంతో వెంటనే మార్కింగ్ ఇచ్చారు. పనులకు శ్రీకారం చుట్టారు.



గాంధీ మండపం నిర్మాణం పనులకు శ్రీకారం



తిరుపతిలో గురువారం అన్నక్యాంటిన్లను ప్రారంభిస్తున్న తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పక్కన కమిషనర్ ఎన్.మౌర్య తదితరులు

తిరుపతి కార్పొరేషన్, ప్రభాతవార్త

## అమ్మవారి పాదాల తయారీకి శారద దంపతులు విరాళం

వెంకటగిరి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



వెంకటగిరి గ్రామ శక్తి స్వరూపిణి పోలేరమ్మ అమ్మవారికి పాదాల తయారీకి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్ దొంతు శారద, బాలకృష్ణలు రెండు లక్షల విరాళాన్ని అందజేశారు. పోలేరమ్మ జాతర నాటికి అమ్మవారికి పాదాలు తయారు చేయించాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నిర్ణయించారు. దాతలు ముందుకు రావాలని వారు ప్రకటించడంతో తమ వంతుగా బాలకృష్ణ దంపతులు రెండు లక్షల విరాళాన్ని ప్రకటించారు. పోలేరమ్మ కిరీటం తయారీ కూడా వారు ఆరు లక్షల రూపాయిల వరకు ఇచ్చారు. పోలేరమ్మ గుడిలో శారద, బాలకృష్ణ పూజలు నిర్వహించారు. భక్తులకు పసుపు కుంకుమ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ వార్షికోత్సవం

తిరుపతిరూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:
శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ వార్షికోత్సవం 'అనంత్య-2024'ను గురువారం అత్యంత వైభంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య విశిష్ట అతిథిగా వేల్లూరు జిల్లా అటవీ అధికారి డాక్టర్ గురుస్వామి హజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థిగా తన అనుభవాన్ని, కళాశాలలో ఉన్న సంబంధాన్ని నెమరువేసుకుంటూ విద్యార్థులకు గత స్మృతులను వివరించారు. కళాశాల తన జీవితాన్ని ఎలా తీర్చిదిద్దింది...ఉన్నత స్థాయికి ఎలా చేరుకోగలిగారో...వ్యక్తిగత జీవిత విశేషాలను వివరించారు. విద్యార్థులలో ఆలోచనలు రేకెత్తించాలా ఆయన ప్రసంగం కొనసాగింది. ప్రతి విద్యార్థి పోటీ ప్రపంచంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమై ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థిలో ఉన్న అంతర్గత సామర్థ్యాన్ని పరిశోధించాలని, సమయ పరిమాణం, అంతర్గత ప్రేరణ, పట్టుదల, స్నేహితులు విజయ రహస్యాలను పంచుకోవాలన్నారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్శిటీ ఉప కులపతి డాక్టర్ రమణ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ పట్ల కళాశాల చూపుతున్న కృషిని ప్రసంసించారు. వర్శిటీలో మరెన్ని మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. విద్యార్థులు సాంకేతిక విద్యను అందిపుచ్చుకుని ముందుకు వెళ్ళాలన్నారు. శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ వార్షికోత్సవ ఉత్సవాలు మూడు రోజులపాటు కొనసాగాయి. మొదటి రోజున క్రీడా ఉత్సవాలు విద్యార్థులలో నూతన ఉత్సాహన్ని నింపాయి. రెండోరోజు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. పశువైద్య కళాశాల డీన్ డాక్టర్ కె.వీరబ్రహ్మయ్య, అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య, డాక్టర్ వేణు లు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గూడూరు పట్టణంలోని ఎంపిడివో కార్యాలయం పక్కన అన్న క్యాంటీన్‌ను గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి ఆకలి నింపే లక్ష్యంగా గతంలో టిడిపి హయాంలో ఐదు రూపాయిలకే మూడు పూటలా టిఫిన్, భోజనం అందించామన్నారు. గత ప్రభుత్వం అన్న క్యాంటీన్‌లను మూసివేసి, పేదల కడుపు కొట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిఎం చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్‌లను విడతల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా పున: ప్రారంభించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సతీమణి పాశిం సంధ్యరాణి, గుండాల లీలావతి, నెలబల్లి భాస్కర్ రెడ్డి, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, గుండాల భారతి, మట్టం శ్రావణి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో అన్న క్యాంటీన్ ప్రారంభం

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త
సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని గమండ్లవీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను గురువారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చేందుకు తక్కువ వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎంవి నారాయణరెడ్డి, టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, ఎజి కిషోర్, బండారు ఆంజనేయులు, శ్రీధర్, ఇవి సురేష్, మేడా సాయి, ఇట్టగుంట రత్నయ్య, చిట్టేటిపెరుమాళ్లు, బట్టా సుబ్రహ్మణ్యం, తిరుమలరావు,సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధికి ఎస్సీవీ రూ.10లక్షలు విరాళం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



విజయవాడ వరదబాధితుల సహాయార్థం సిఎం సహాయ నిధికి శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు ఎస్సీవీ నాయుడు, ఆయన కుమారుడు డాక్టర్ ఎస్‌సివి శ్రీకాంత్‌లు కలసి రూ.10లక్షలు విరాళాన్ని చెక్కు రూపంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును అమరావతిలో కలసి అందించారు. ఎస్సీవీ నాయుడును సిఎం చంద్రబాబు అభినందించారు. అనంతరం శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల రాజకీయ పరిస్థితులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరాతీశారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని సూచించారు. కార్యక్రమంలో గోగినేని భాస్కర్‌నాయుడు, సుబ్రమణ్యం, రవి తదితరులుపాల్గొన్నారు.

## వరద బాధితులకు సైకం జయచంద్రారెడ్డి భారీ విరాళం

**-మంత్రి లోకేష్‌కు రూ.10లక్ష చెక్కును అందజేసిన సైకం**

తిరుపతిరూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన తుఫాన్‌కు విజయవాడ అతలాకుతలమైన విషయం తెల్సిందే. ఆంధ్ర రాష్ట్రానికి అఫార నష్టం కలిగించి, ఆపన్న హస్తం కోసం ప్రజలు అర్రులు చాచిన విషయం అందరికి తెల్సిందే. చిత్తూరు పర్యాటన నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌బాబును రేణిగుంట విమానాశ్రయంలో సివిల్ సప్లై మాజీ చైర్మెన్ సైకం జయచంద్రారెడ్డి కలిసి వరదబాధితుల సహాయార్థంగా రూ.10లక్షల రుపాయాల చెక్కును అందజేసి, సైకం తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆకాల తుఫాన్ వల్ల విజయవాడ ప్రజలు చాలా నష్ట పోయారని, ప్రజలకు నేను ఉన్నాను అంటూ అహర్నిశలు కష్టపడి భరోసా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. అఫాద సమయంలో వయస్సును సైతం లెక్క చేయకుండా వరద ముంపు ప్రాంతాలలోనే కలయ తిరుగుతూ వరద బాధితులకు భరోసా కల్పించారని, అలాంటి ముఖ్యమంత్రి ఆంధ్ర రాష్ట్రాన్నికి ఉండటం ఆంధ్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని పేర్కొన్నారు.

## బిజెపి మిత్రపక్షాలు తీరుమార్చుకోవాలి : కాంగ్రెస్

తిరుపతి, సెప్టెంబర్ 19ప్రభాతవార్త:
కేంద్రంలో మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పార్టీ నాయకులు, ఎంపిలు, మిత్రపక్ష పార్టీల నాయకులు జాతీయ పార్టీ కాంగ్రెస్‌పై ఉగ్రవాదుల్లా వ్యవహరిస్తున్నారని తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. బిజెపి మిత్రపక్షాల నేతలు తీరుమార్చుకోకపోతే ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. గురువారం ఉదయం తిరుపతిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు జిల్లా అధ్యక్షుడు బాలగురవంబాబు, తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి వెంకట నరసింహులు, మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు సింధుజ, ముసీనా బేగం, కాంగ్రెస్ నాయకులు చిత్తూరు శివశంకర్, ప్రేమ్‌సాగర్, లోకేష్, దామోదర్‌రెడ్డి, గోపి, మోహన్. రాజు తదితరులు బిజెపి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ, ఎస్సీఎస్టీ బిసిల సంస్కరణ ఒక్కకాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందన్నారు. బిజెపి నేతలు తమ స్థాయి మరచి విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు.

## వెలుగులో అవినీతి చీకట్లపై విచారణ ప్రారంభం

**-11మంది బృందంతో రంగంలోకి**

**అధికారులను చుట్టుముట్టిన మహిళలు**





తొట్టంబేడు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త
వెలుగులో అవినీతి చీకట్లు కోట్లు రూపాయలు ధనం దుర్వినియోగంపై పత్రికల్లో వరుసకథనాలు ప్రచురితం కావడంతో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ స్పందించి ఈనిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని 11మందితో కూడిన బృందాన్ని నియమించారు. ఈమేరకు నియమించిన అధికారుల్లో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (ఫైనాన్స్) టి.వెంకటేశులు, బ్యాంకు లింకేజీ ఎపిఎం డివి.సుబ్బారెడ్డి, స్త్రీనిధి ఏజియం హేమంత్‌లతో పాటు ఎల్ సిసిలు పి.గరటారెడ్డి, వై.లక్ష్మి, యల్.నిమ్మి, సిసిలు జానకిరాం, జగదీష్, రమేష్, గౌతం కుమార్, మాధవయ్యలను నియమించారు. చియ్యవరం 1,2లో సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. ఈసందర్భంగా వెలుగు జిల్లా ప్రాజెక్టు మేనేజర్(ఫైనాన్స్) టి.వెంకటేశులు మాట్లాడుతూ పత్రికల్లో వచ్చిన కథనాలు ఆధారంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమగ్ర విచారణ చేపట్టమని ఆదేశించారని ఇందులో భాగంగా 11మందితో కూడిన సభ్యులను నియమించారన్నారు. వెలుగు కార్యాలయంలో రికార్డులను పరిశీలించామని అయితే ఇక్కడ రూ.1.83కోట్లు దుర్వినియోగం చేసినట్లు తెలిసిందన్నారు. అయితే దీనిపై ఎలా విచారణ చేపట్టాలో సంబంధిత విచారణ అధికారులకు తెలియజేసినట్లు వివరించారు. అంతేకాకుండా కాసరం 1,2, చోడవరం, గుండేలిగుంట గ్రామాల్లో కూడా వెలుగు ప్రాజెక్టు నుంచి మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాలపై సమగ్ర విచారణ చేసి నివేదికను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు.

**అధికారులను చుట్టుముట్టిన మహిళలు..**

అధికారులు చియ్యవరం గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టడంతో మహిళా సంఘాల లీడర్లు, సభ్యులు అధికారులను చుట్టుముట్టారు. వారివారి మినిట్స్‌పుస్తకాలు, గత నెలలో సంఘమిత్రలు సమావేశం నిర్వహించి ఎవరెవరు ఎంతెంత కట్టాలో పేపర్లో రాసినట్లు ఉన్న కాగితాలను అధికారులకు చూపించారు. దీంతో గ్రామంలో ఉన్న రామమందిరం మొత్తం మహిళలతో నిండిపోయింది. సమగ్రంగా విచారణ జరిపిన తర్వాతనివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తామన్నారు.